# అఖండ భూమి
AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

ప్రచురణ : కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 06 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజీలు : 08 సోమవారం 02-03-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,





గల్ఫ్‌లోని కోటి మంది భారతీయుల భద్రత ఆందోళనకరం: ఒవైసీ



ఆరోగ్యశ్రీని పూర్తిగా చంపే కుట్ర: వైఎస్ షర్మిల

# దేవుడికి ద్రోహం చేస్తే క్షమించను

- ★ త్వరలో 'ఏఐ డాక్టర్' సేవలు
- ★ కర్నూలులో క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్
- ★ దిగ్గజ సంస్థల రాకతో ఉత్తరాంధ్రలో పేదరికం దూరం
- ★ రావివలస ప్రజావేదికలో సీఎం చంద్రబాబు
- ★ పేదల ఇళ్లకు వెళ్లి, సామాజిక పింఛన్ల పంపిణీ



విజయనగరం: ప్రజల ఆరోగ్య ప్రమాణాలు పెంచేందుకు అత్యాధునిక వైద్యసేవలను అందుబాటులోకి తెస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో వైద్యరంగాన్ని బలోపేతం చేస్తున్నామని, ఇప్పటికే సంజీవని పేరిట డిజిటల్ హెల్త్ రికార్డుల నమోదు చేపట్టామని గుర్తుచేశారు. త్వరలో 'ఏఐ డాక్టర్' ద్వారా రోగులకు ప్రాథమిక అంశాల్లో సందేహాలు నివృత్తి చేస్తామని, అవసరమైతే చికిత్స కూడా జరిగేలా చూస్తామన్నారు. సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలంలో శనివారం సీఎం చంద్రబాబు పర్యటించారు. తొలుత చీపురుపల్లి ప్రాంతీయ ఆసుపత్రిని సందర్శించారు. మిగతా.. 2లో

# హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌ను ప్రారంభించిన సీఎం



విద్యార్థినికి టీకా వేస్తున్న ఆరోగ్య సిబ్బంది, చిత్రంలో సీఎం చంద్రబాబు, మంత్రి సత్యకుమార్

విజయనగరం, న్యూస్‌టుడే, చీపురుపల్లి/గ్రామీణం: భవిష్యత్తులో క్యాన్సర్ రహిత సమాజానికి అందరం పాటుపడదామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ సాధించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో భాగంగా హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో కలిసి విజయనగరం జిల్లా చీపురుపల్లి ప్రాంతీయాసుపత్రిలో శనివారం ఆయన ప్రారంభించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గదిలో ఈ ప్రక్రియ తీరును పరిశీలించారు. 14 ఏళ్ల బాలికలు ఎ.పావని, పి.కౌశల్యకీర్తి, కె.లావణ్య, పి.జోషికకు టీకాలు వేయించారు. అనంతరం వారితో మాట్లాడారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండ్యన్, డైరెక్టర్ కె.పద్మావతి, రాష్ట్ర ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ దేవి, డీఎంహెచ్‌వో డాక్టర్ జీవనరాణి తదితరులు పాల్గొన్నారు

# జలమండలికి భూ కేటాయింపులు రద్దు

శారదాపీఠం భూముల అంశంపై సీఎం ఆరా

శారదాపీఠం భూములపై సీఎం రేవంత్ కీలక నిర్ణయం

కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ పరిధిలో సుమారు రెండున్నర ఎకరాల భూమిని కేటాయించింది



హైదరాబాద్: తెలంగాణలోని శారదాపీఠం భూముల అంశానికి సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. భూములను శారదా పీఠానికే కొనసాగించాలని ఆదేశించారు. అదే సమయంలో జలమండలికి భూ కేటాయింపులు రద్దు చేశారు. మిగతా.. 2లో

# ఖమేనీ హత్య హేయమైన చర్య

ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యను తీవ్రంగా ఖండించిన ప్రియాంక గాంధీ



## ప్రజాస్వామ్య దేశాల తీరు హేయమంటూ ఎక్స్ వేదికగా ఆగ్రహం

## మహాత్మా గాంధీ సూక్తులను గుర్తు చేస్తూ శాంతి ఆవశ్యకతపై ట్వీట్

### గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయులను రక్షించాలని మోదీకి డిమాండ్

వయనాడ్ : వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హత్యను తీవ్రంగా ఖండించారు. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో ఖమేనీ మరణించడం, అనంతరం మిగతా.. 2లో




# 'ఇరాన్‌పై దాడుల్ని భారత్ ఖండించాలి'

## 'ఇరాన్‌పై దాడులను మేం ఖండిస్తున్నాం

- ● ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హత్య చట్టవిరుద్ధం
- ● ఆయన షియా సమాజానికి గొప్ప నాయకుడు'
- ● ఇరాన్‌పై దాడుల్ని తక్షణమే ముగియాలని,ఈ విషయంలో భారత ప్రభుత్వం తన పాత్ర పోషించాలి

## జూన్ 2న తెలంగాణ పండుగ

# ఘనంగా జరుపుకోవాలి

- ★ ప్రజాపాలనప్రగతి ప్రణాళిక పేరుతో రాష్ట్రమంతటా ప్రత్యేక కార్యక్రమం
- ★ గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు...
- ★ పౌర సేవలను సులభతరం చేసేలా సాంకేతిక సంస్కరణలు
- ★ సంస్కరణల కోసం సీనియర్ ఐఏఎస్ జయేశ్ ఆధ్వర్యంలో కమిటీ
- ★ ఐఏఎస్ అధికారులే ప్రభుత్వానికి వెన్నెముక
- ★ 4న కలెక్టర్ల సమావేశంలో అందరి పనితీరుపై మాట్లాడతా




★ కార్యదర్శుల సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: ప్రజాప్రభుత్వ పథకాలు.. అభివృద్ధి పనులు, ప్రజోపయోగ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే సంకల్పంతో రాష్ట్రంలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజులపాటు 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'కార్యక్రమం చేపడుతున్నట్లు మిగతా.. 2లో




## వైద్య రంగానికి బడ్జెట్‌లో 6 శాతంతో నిధుల వెల్లువ

- ● క్యాన్సర్ రహిత సమాజమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం: సీఎం చంద్రబాబు
- ● 15 ఏళ్లలోపు బాలికలకు ఉచిత హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ షురూ
- ● ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు కీలక హామీ
- ● గత ప్రభుత్వంలో తిరుమల పవిత్రతకూ భంగం కలిగించారంటూ ఫైర్

## మీకోసం నరక ద్వారాలు

# తెరిచి ఉంచుతున్నాం..




. అమెరికా, ఇజ్రాయెల్ పై ఇరాన్ ప్రతీకార దాడులు

అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడి దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మరణం

ప్రతీకారంగా గంటల వ్యవధిలోనే విరుచుకుపడ్డ ఇరాన్ సైన్యం

కువైట్, దుబాయ్‌లోని అమెరికా బేస్‌లే లక్ష్యంగా క్షిపణి దాడులు

దుబాయ్ ఎయిర్‌పోర్ట్ సహా పలు కీలక ప్రాంతాల్లో పేలుళ్లు

యుద్ధం విస్తరించే ప్రమాదంపై ఐక్యరాజ్యసమితి తీవ్ర ఆందోళన

ఢిల్లీ: మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు దట్టంగా అలుముకున్నాయి. ఇరాన్ అణు చర్చలు విఫలమైన నేపథ్యంలో అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడిగా నిర్వహించిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతోల్లా అలీ ఖమేనీ మరణించడం తెలిసిందే. టెహ్రాన్‌తో పాటు పలు నగరాలపై జరిగిన ఈ భీకర వైమానిక దాడులకు మిగతా.. 2లో

# వేసవి భగభగలు

- ▶▶ ఈ వేసవిలో అత్యధిక వేడిమి రోజులే ఉండే చాన్స్
- ▶▶ ఏప్రిల్ మొదటి వారం నుంచే 40 డిగ్రీలు దాటనున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు... మే నెలలో గరిష్ఠంగా
- ▶▶ 44 నుంచి 46 డిగ్రీ సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు
- ▶▶ ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం
- ▶▶ భూపాలపల్లి, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో వడగాలుల ప్రభావం



హైదరాబాద్: వేసవి భగభగలు తీవ్రమవుతున్నాయి. ప్రస్తుతం సాధారణ స్థితిలో నమోదు కావాల్సిన ఉష్ణోగ్రతలు ఒకట్రెండు డిగ్రీల సెల్సియస్ మేర అధికంగా నమోదవుతుండగా రానురాను తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా మార్చి నుంచి మే మధ్య కాలాన్ని వేసవి సీజన్‌గా పరిగణిస్తాం. ఈ ఏడాది వేసవి ఉష్ణోగ్రతలు ఫిబ్రవరి రెండో వారం మిగతా.. 2లో

# వైద్య రంగానికి బడ్జెట్‌లో 6 శాతంతో నిధుల వెల్లువ

అమరావతి: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని జోడు గుర్రాల్లా పరుగులు పెట్టిస్తున్నామని, ప్రజారోగ్యానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం రావివలసలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం జరిగిన ప్రజావేదిక సభలో ఆయన మాట్లాడుతూ... క్యాన్సర్ రహిత సమాజమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామన్నారు. మహిళల్లో అత్యధికంగా వస్తున్న సర్వైకల్ క్యాన్సర్‌ను అరికట్టేందుకు 15 ఏళ్లలోపు బాలికలకు హెచ్‌పీవీ టీకాలను ఉచితంగా అందిస్తున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. బయట మార్కెట్లో రూ.4 వేలు ఉండే ఈ టీకాను, రాష్ట్రంలోని 3.45 లక్షల మంది బాలికలకు ఉచితంగా అందించేందుకు రూ.14.11 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. కర్నూలులో రూ.50 కోట్లతో స్టేట్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేస్తున్నామని, తాజా బడ్జెట్‌లో వైద్య రంగానికి ఏకంగా రూ.19,305 కోట్లు కేటాయించామని తెలిపారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై సీఎం కీలక ప్రకటన చేశారు. రాబోయే మూడేళ్లలో ఉత్తరాంధ్రలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసి, ప్రతి ఎకరానికి నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్, విశాఖలో డేటా సెంటర్ల రాకతో ఈ ప్రాంత ముఖచిత్రం మారిపోనుందని చెప్పారు. గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గత పాలకులు ప్రజలనే కాకుండా దేవుడిని కూడా మోసం చేశారని, తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడి అపచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా భూములు కాజేయాలని చూస్తే, తాము అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేసి ప్రజలకు భరోసా కల్పించామని గుర్తుచేశారు. సమపాళ్లలో అభివృద్ధి, సంక్షేమం అందిస్తూ 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ' ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే ఎన్డీఏ కూటమి లక్ష్యమని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

## జలమండలికి భూ కేటాయింపులు రద్దు

హైదరాబాద్: తెలంగాణలోని శారదాపీఠం భూముల అంశానికి సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. భూములను శారదా పీఠానికే కొనసాగించాలని ఆదేశించారు. అదే సమయంలో జలమండలికి భూ కేటాయింపులు రద్దు చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారుల సీఎం రేవంత్ సమావేశం అయ్యారు. 99 రోజుల కార్యచరణ ప్రణాళికపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యంగా శారదాపీఠం భూముల అంశంపై సీఎం ఆరా తీశారు. ఈ క్రమంలోనే నిర్మాణాల తాజా స్థితిని తెలియజేయనందుకు అధికారులపై రేవంత్ ఫైర్ అయినట్లు సమాచారం. కాగా, 2019లో తెలంగాణలో విశాఖ శ్రీశారదా పీఠానికి అప్పటి కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ పరిధిలో సుమారు రెండున్నర ఎకరాల భూమిని కేటాయించింది. విలువైన ప్రభుత్వ భూమిని కేవలం రూపాయికే కట్టబెట్టడంపై ఆ సమయంలో చర్చలు నడిచాయి. ఈ భూమి కేటాయింపు పీఠం యొక్క ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల నిమిత్తం జరిగిందని, ఇది ఆ పీఠం విజ్ఞప్తి మేరకే జరిగినట్లు తెలుస్తోంది.

బీఆర్ఎస్ ధ్వజం

శారదా పీఠం భూములు అంశానికి సంబంధించి రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ ధ్వజమెత్తింది. తెలంగాణలో ఇళ్లు కూల్చడం అయిపోయిందని, ఇక దేవాలయాలు కూల్చడానికి కాంగ్రెస్ నేతలు సిద్ధమయ్యారంటూ హరీష్ రావు విమర్శించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండటం ఇష్టం లేదా అంటూ ప్రశ్నించారు.

# 'ఇరాన్‌పై దాడుల్ని భారత్ ఖండించాలి'

## 'ఇరాన్‌పై దాడులను మేం ఖండిస్తున్నాం

హైదరాబాద్: మధ్య ప్రాచ్య దేశాలపై అమెరికా-ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల్ని భారత్ ఖండించాలని ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులపై ఓవైసీ స్పందించారు. 'ఇరాన్‌పై దాడులను మేం ఖండిస్తున్నాం. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హత్య చట్టవిరుద్ధం, అనైతికం. ఆయన షియా సమాజానికి గొప్ప నాయకుడు' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇరాన్‌పై దాడుల్ని తక్షణమే ముగియాలని,ఈ విషయంలో భారత ప్రభుత్వం తన పాత్ర పోషించాలని కోరారు. ఈ దాడులు ఇలాగే కొనసాగితే గల్ఫ్ ప్రాంతంలో తీవ్ర అస్థిరత నెలకొనే అవకాశం ఉంది. దాడుల్ని కేంద్రం ఖండించాలి. అంతర్జాతీయ స్థాయిలో దేశం శాంతి ప్రయత్నాలకు ముందడుగు వేయాలి. గల్ఫ్ దేశాల్లో దాదాపు కోటి (10 మిలియన్) మంది భారతీయులు ఉద్యోగాలు చేస్తున్నారు. యుద్ధం కొనసాగితే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. ఈ యుద్ధం కొనసాగితే గల్ఫ్ ప్రాంతంలో ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో కల్లోలం తప్పదు. భారతీయులు అక్కడ చిక్కుకుపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.


## ఈ హత్య కిరాతకమైన చర్య... ఖమేనీ మరణంపై ఘాటుగా స్పందించిన పుతిన్

ఢిల్లీ: ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ మరణంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్రంగా స్పందించారు. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో ఖమేనీ ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని 'సినికల్ మర్డర్' (కిరాతక హత్య)గా అభివర్ణించిన పుతిన్.. ఇది అంతర్జాతీయ చట్టాలను, మానవత్వాన్ని పూర్తిగా ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. ఈ మేరకు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌కు పుతిన్ ఓ లేఖ రాశారు. ఖమేనీని రష్యాలో అత్యుత్తమ రాజనీతిజ్ఞుడిగా గుర్తుంచుకుంటామని, ఇరు దేశాల సంబంధాల బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశారని ఆ లేఖలో కొనియాడారు. శనివారం జరిగిన ఈ దాడుల్లో ఖమేనీతో పాటు ఆయన కుటుంబ సభ్యులు, పలువురు సీనియర్ సైనిక అధికారులు మరణించినట్లు ఇరాన్ మీడియా ధృవీకరించింది. ఈ ఘటనతో ఇరాన్ 40 రోజుల పాటు సంతాప దినాలను ప్రకటించింది. తమ నాయకుడి మరణానికి ప్రతీకారం తీర్చుకోవడం తమ చట్టబద్ధమైన హక్కు, బాధ్యత అని ఇరాన్ స్పష్టం చేసింది. మరోవైపు ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తుండటంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ అధినేతలు స్పందిస్తూ.. అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు జరగాలని సూచించారు. ఖమేనీ మరణం ప్రపంచ రాజకీయాల్లో, ముఖ్యంగా రష్యా-ఇరాన్ సంబంధాల్లో కీలక మార్పులకు కారణం కావచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

# అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సైన్యాధిపతి మౌసవి మృతి

ఢిల్లీ: ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన సంయుక్త వైమానిక దాడులు ఆ దేశానికి కోలుకోలేని దెబ్బతీశాయి. ఈ దాడుల్లో ఇరాన్ ఆర్మీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ అబ్దోల్లాహిం మౌసవి మరణించినట్లు ఆ దేశ ప్రభుత్వ మీడియా ఐఆర్ఐబీ టీవీ ఆదివారం వెల్లడించింది. జిన్హువా వార్తా సంస్థ కథనం ప్రకారం.. టెహ్రాన్‌పై జరిగిన ఈ భీకర దాడుల్లో ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) చీఫ్ కమాండర్ మొహమ్మద్ పాక్‌పూర్, రక్షణ మండలి కార్యదర్శి అలీ షంఖానీ, రక్షణ మంత్రి అజీజ్ నసిర్‌జాదే కూడా ప్రాణాలు కోల్పోయారు. టెహ్రాన్‌లోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఇరాన్ ఉన్నతాధికారులు సమావేశమైనట్లు మిలిటరీ ఇంటెలిజెన్స్ గుర్తించిందని, ఆ వెంటనే ఇజ్రాయెల్ ఎయిర్ ఫోర్స్ మెరుపు దాడులు చేసిందని ఇజ్రాయెల్ రక్షణ దళం (ఐడీఎఫ్) ప్రకటించింది. ఈ ఆపరేషన్‌లో రక్షణ మంత్రి, ఐఆర్‌జీసీ చీఫ్ సహా మొత్తం ఏడుగురు సీనియర్ కమాండర్లను మట్టుబెట్టినట్లు ఐడీఎఫ్ స్పష్టం చేసింది. మరికొంతమంది బాధితుల వివరాలు వెల్లడికాల్సి ఉందని స్థానిక మీడియా పేర్కొంది. మరోవైపు, ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతి చెందినట్లు ఆ దేశ ప్రభుత్వ టీవీ అధికారికంగా ధృవీకరించింది. తమ నాయకుడి మరణంపై ఐఆర్‌జీసీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఖమేనీ మరణానికి కారణమైన అమెరికా, ఇజ్రాయెల్ "హంతకులపై" ప్రతీకారం తీర్చుకుంటామని టెలిగ్రామ్ వేదికగా శపథం చేసింది. చరిత్రలో ఎన్నడూ చూడని విధంగా అత్యంత భీకరమైన దాడులతో (ఫెరోషియస్ అఫెన్సివ్) సమాధానం చెబుతామని, తమ దేశంపై దాడి చేసిన వారికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించింది. ఈ పరిణామాలతో పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి.

# పేలుడు పదార్థాల ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం.. 15 మంది మృతి



మహారాష్ట్ర: మహారాష్ట్రలో ఘోర ప్రమాదం సంభవించింది. నాగ్‌పూర్ జిల్లాలోని ఓ పేలుడు పదార్థాల తయారీ ఫ్యాక్టరీలో ఆదివారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో కనీసం 15 మంది మృతి చెందారని, పలువురు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కటోల్ తహసీల్ పరిధిలోని రౌల్‌గావ్ గ్రామంలో ఉన్న ఎస్‌బీఎల్ ఎనర్జీ లిమిటెడ్ ఫ్యాక్టరీలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మైనింగ్, పారిశ్రామిక అవసరాల కోసం ఈ కంపెనీ పేలుడు పదార్థాలను తయారు చేస్తుంది. ఉదయం 7 గంటల నుంచి 7:15 గంటల మధ్య ఫ్యాక్టరీలోని డిటోనేటర్ ప్యాకింగ్ యూనిట్‌లో ఈ పేలుడు జరిగినట్లు కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. పేలుడులో గాయపడిన వారిని వెంటనే నాగ్‌పూర్‌లోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, పూర్తి వివరాలతో త్వరలో ఒక ప్రకటన విడుదల చేస్తామని కంపెనీ అధికారి ఒకరు తెలిపారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుల సంఖ్యపై భిన్నమైన నివేదికలు వస్తుండటంతో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జూన్ 2న తెలంగాణ పండుగ ఘనంగా జరుపుకోవాలి



ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని 99 రోజుల కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వర్తించాలని ఆదేశించారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి కార్యక్రమాల షెడ్యూల్‌ను రూపొందించి, వాటిని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక లోగో తయారు చేయాలని సీఎస్‌ను ఆదేశించారు. ఫైళ్లలో ఉన్న నిర్ణయాలు క్షేత్రస్థాయిలో ఫలితాలుగా మారాలని, ప్రజలకు పథకాల ప్రయోజనం ప్రత్యక్షంగా చేరేలా యంత్రాంగం మొత్తం ఒకే లక్ష్యంతో పనిచేయాలని చెప్పారు. ఈ 99 రోజుల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్‌తోపాటు రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు అన్ని కార్యాలయాల్లో పారిశుధ్యం, పరిశుభ్రత కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. ఇందుకు ప్రతి శాఖ, ప్రతి జిల్లా, ప్రతి అధికారి మిషన్ మోడ్‌లో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. అన్ని ప్రభుత్వ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో శనివారం సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. పురోగతిని స్వయంగా పరిశీలిస్తానని, క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తానని చెప్పారు. అధికారుల పనితీరు లోపాలను సహించబోమని హెచ్చరించారు. ఐఏఎస్ అధికారులే ప్రభుత్వానికి వెన్నెముక అని.. ప్రతి పథకం, ప్రతి పాలసీ విజయం, వైఫల్యం వారిపైనే ఆధారపడి ఉన్నాయన్నారు. మార్చి 4న నిర్వహించే కలెక్టర్ల సమావేశంలో అందరి పని తీరుపై మాట్లాడతానని వెల్లడించారు.

ఇంటి నుంచే అన్ని సేవలు పొందేలా..

పరిపాలనలో అధునాతన సాంకేతికను సమర్థంగా వినియోగించాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రజలు ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారానే అన్ని పథకాలు, సేవలు పొందేలా సాంకేతిక సంస్కరణలు తీసుకురావాలని నిర్దేశించారు. కరెంట్ మీటర్, ఇళ్ల నిర్మాణానికి అనుమతి, నల్లా కనెక్షన్ మొదలు ప్రభుత్వం నుంచి పొందాల్సిన అనుమతులు, సేవలకు ప్రజలు ఆఫీసులకు రావాల్సిన అవసరం లేకుండా పనులు జరగాలని చెప్పారు. వాహనం కొన్న షోరూంలోనే రిజిస్ట్రేషన్ చేసే విధానం అమల్లోకి వచ్చిందని, ఇలా ప్రతి విభాగంలోనూ సంస్కరణలు తీసుకురావాలన్నారు. ఏ ఫైలు, ఏ అర్జీ ఎక్కడ ఉందో దరఖాస్తుదారు తెలుసుకునే సునాయస విధానం ఉండాలని సూచించారు. సమూల మార్పులతో సాంకేతిక సంస్కరణలు అమలు చేసేందుకు ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్ అధ్వర్యంలో కమిటీ వేయాలని ఆదేశించారు. మూడు వారాల్లో నివేదికను అందజేయాలని కోరారు. ప్రతీ విభాగంలో డిజిటల్ గవర్నెన్స్ అమలు చేయాలని, డేటా నిల్వ చేస్తున్న పాత కాలం సర్వర్లను వచ్చే 20 ఏళ్లకు సరిపడేలా అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు.

కేంద్రం సమ్మిట్‌పై విమర్శలొచ్చాయి..

కేంద్రం నిర్వహించిన ఏఐ సమ్మిట్‌పై కొన్ని విమర్శలు వచ్చాయని, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అందరి దృష్టిని ఆకర్షించిందని సీఎం రేవంత్ అన్నారు. రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ మూడు జోన్లుగా విభజించామని గుర్తు చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో చేపట్టాల్సిన సర్వీస్ సెక్టార్ అభివృద్ధికి ప్రణాళిక రూపొందించుకోవాలని చెప్పారు. ప్రతి ఐఏఎస్ అధికారి తమ శాఖలో బెస్ట్ ప్రోగ్రామ్‌ను డిజైన్ చేసుకోవాలని, తమంతట తాముగా గర్వపడే కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

ఉద్యోగుల డేటా సిద్ధంగా ఉండాలి..

రెగ్యులర్ ఉద్యోగులతోపాటు అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల సమాచారం అన్ని శాఖల కార్యదర్శుల వద్ద సిద్ధంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదని ఆదేశించారు. ప్రతి శాఖకు సొంత భవనం ఉండాలని, బడ్జెట్ ప్రతిపాదనల్లో వీటిని చేర్చాలని సూచించారు. కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను రాబట్టుకునేందుకు ప్రతి శాఖ అప్రమత్తంగా ఉండాలని, నిధుల సద్వినియోగం చేపట్టడం వల్ల ప్రత్యేక రాయితీలు, ప్రోత్సాహకాలు కూడా రాష్ట్రం సాధించుకునే అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం ఉండాలని, అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

### ప్రజలు మార్పును స్వాగతిస్తున్నారు..

పారదర్శకత, జవాబుదారీతనం, మార్పును తీసుకొస్తామనే హామీతో అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం రెండేళ్ల మూడు నెలలు పూర్తి చేసుకుందని, ప్రజలు కోరుకున్న మార్పును స్వాగతిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వరుస ఎన్నికల్లో ప్రజలు తమ ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారని అన్నారు. ఇప్పటివరకు సాధించిన విజయాలను నిజాయితీగా అంచనా వేసుకుని, ఎక్కడ లోటుపాట్లు ఉన్నాయో గుర్తించాలని అధికారులను హెచ్చరించారు. వచ్చే ఎన్నికల నాటికి మిగిలిన రెండేళ్లు తొమ్మిది నెలలకు సరైన ప్రణాళికతో కార్యాచరణ రూపొందించుకోవాలని సీఎం సూచించారు.

# దేవుడికి ద్రోహం చేస్తే క్షమించను

మొదటి పేజి తరువాయి

బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిరోధక టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రావివలస గ్రామంలో ఏర్పాటుచేసిన ప్రజావేదిక సభలో చంద్రబాబు మాట్లాడారు. ప్రసంగం ఆయన మాటల్లోనే.. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ ఐటీ సంస్థలు ఉత్తరాంధ్రకు వస్తున్నాయి. భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి వస్తే ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. విజయనగరం జిల్లాలో గిరిజన విశ్వవిద్యాలయ నిర్మాణం త్వరలో పూర్తవుతుంది. ఉత్తరాంధ్ర తీరంలో అపారంగా ఖనిజ నిక్షేపాలున్నాయి. సంబంధిత పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉద్యోగాలు వస్తాయి. పేదరికం దూరమవుతుంది. గత ప్రభుత్వం భూ రికార్డులను మార్చేసింది. అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుచేసి, రెవెన్యూ రీసర్వే చేస్తున్నాం. క్యూఆర్ కోడ్ వంటి ఫీచర్లతో పట్టాదారు పాసు పుస్తకాలు అందజేస్తున్నాం. తప్పుచేసిన వారెవరైనా వదిలిపెట్టను. దేవుడికి ద్రోహం చేస్తే అస్సలు క్షమించను. గత ప్రభుత్వంలో రసాయనాలతో నెయ్యి తయారుచేసి తిరుమలలో స్వామివారికి నైవేద్యంగా సమర్పించారంటే.. ఎంత దుర్మార్గంగా వ్యవహరించారో అర్థం చేసుకోవాలి. వైకాపా ఎమ్మెల్యేలు ప్రజాసమస్యలపై చర్చించడానికి శాసనసభకు రాకుండా.. అడ్డదారుల్లో మాట్లాడుతున్నారు. వారి ఐదేళ్ల పాలనలో రౌడీయిజం పరాకాష్ఠకు చేరింది. నేడు రాష్ట్రంలో రౌడీలకు చోటులేదు. గంజాయి బ్యాచ్.. ఖబడ్దార్!

బాధితుల్లో మహిళలే ఎక్కువ..

దేశంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఉచితంగా వేసేలా ప్రధాని మోదీ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2012 నాటి నివేదికల ప్రకారం రాష్ట్రంలో 29 వేల మందికి పైగా క్యాన్సర్ బాధితులుండగా, 2025 నాటికి ఆ సంఖ్య 32 వేలకు మించింది. మహిళలు ఎక్కువగా దీని బారినపడుతున్నారు. గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా ఇస్తున్నాం. ఒక డోస్‌కు రూ.4 వేల వరకు ఖర్చవుతుంది. ప్రభుత్వం ఉచితంగానే అందిస్తోంది. ఇప్పటికే 1.72 కోట్ల మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేశాం. 5.07 లక్షల మందికి నోటి క్యాన్సర్ రావొచ్చని ఫలితాల్లో వెల్లడైంది. 2.58 లక్షల మందికి రొమ్ము, మరో 3.40 లక్షల మందికి గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే ప్రమాదముందని తేలింది. రోగులకు చికిత్స, పరిశోధనల కోసం కర్నూలులో క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేస్తున్నాం. తాజా బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి రూ.19,300 కోట్లు కేటాయించాం. పేదలకు రూ.2.5 లక్షల ఆరోగ్య బీమా అందించాలన్నది ప్రణాళిక. బీమా కంపెనీల ద్వారా 2.5 లక్షల వరకు ఉచిత వైద్యసేవలు అందిస్తాం. ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా రూ.25 లక్షల వరకు బీమా కల్పిస్తాం. పంటలకు పురుగు మందులు మోతాదుకు మించి వాడొద్దు. అధిక యూరియా వినియోగం క్యాన్సర్‌కు కారణమవుతోంది.


# ఖమేనీ హత్య హేయమైన చర్య

మొదటి పేజి తరువాయి

అనంతరం పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై ఆమె ఆదివారం ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రపంచానికి ఇప్పుడు కావాల్సింది యుద్ధం కాదని, శాంతి అని ఆమె స్పష్టం చేశారు. "కన్నుకు కన్ను సిద్ధాంతం ప్రపంచాన్ని గుడ్డిది చేస్తుంది" అన్న మహాత్మా గాంధీ మాటలను ప్రియాంక ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజాస్వామ్య దేశాలకు నాయకత్వం వహిస్తున్నామని చెప్పుకునే వారు, ఒక సార్వభౌమ దేశాధినేతను ఇలా లక్ష్యంగా చేసుకుని హత్య చేయడం, వేలాది మంది అమాయకుల ప్రాణాలు తీయడం అత్యంత హేయమైన చర్య అని ఆమె మండిపడ్డారు. దీనికి వారు ఏ కారణం చెప్పినా సమర్థనీయం కాదన్నారు. అనేక దేశాలు ఇప్పుడు ఈ ఘర్షణలోకి లాగబడటం విషాదకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో ప్రధాని నరేంద్ర మోదీపై కూడా ఆమె పరోక్ష విమర్శలు చేశారు. ఇజ్రాయెల్ ప్రధాని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ముందు సాగిలపడిన మన ప్రధాని మోదీ, కనీసం ఇప్పుడైనా యుద్ధ ప్రభావిత దేశాల్లో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా వెనక్కి తీసుకురావడానికి కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు ప్రియాంక పేర్కొన్నారు. మరోవైపు, ఖమేనీ హత్య తర్వాత పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్ ప్రతీకార దాడులతో బహ్రెయిన్, కువైట్, దుబాయ్, దోహా, రియాద్ నగరాల్లో పేలుళ్లు వినిపించాయి. యూఏఈ తన గగనతలాన్ని మూసివేయడంతో, అనేక మంది భారతీయులు విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. వారిని సురక్షితంగా స్వదేశానికి రప్పించాలని భారత్ అడ్వైజరీలు జారీ చేసింది.

# వేసవి భగభగలు

మొదటి పేజి తరువాయి



ఈ ఏడాది వేసవి ఉష్ణోగ్రతలు ఫిబ్రవరి రెండో వారం నుంచే ప్రారంభమయ్యాయి. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో సాధారణం, అంతకంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదు కాగా ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో మాత్రం సాధారణం కంటే అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ ఏడాది వేసవి సీజన్‌లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. గతేడాది నవంబర్ నుంచి ఫిబ్రవరి మధ్యనున్న చలికాలంలో ఉష్ణోగ్రతలు భారీగా పతనం కావడం, ఎక్కువ రోజులు అత్యంత తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కావడం, దీనికితోడు చలి తీవ్రత కూడా అధికంగా ఉండగా ఈ ఏడాది వేసవిలో ఇదే తరహాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడం, వేడితో కూడుకున్న రోజులు ఎక్కువగా ఉండే అవకాశాలున్నట్లు నిపుణులు చెబుతున్నారు.

మార్చిలో తేలికపాటి వానలు...

రాష్ట్రంలో గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు ప్రస్తుతం సాధారణ స్థితిలోనే ఉన్నాయి. రానున్న మూడు రోజులు సాధారణ ఉష్ణోగ్రతలే నమోదవుతాయని వాతావరణ శాఖ చెబుతోంది. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతాయని, ఈనెల రెండు, మూడో వారంలో పలుచోట్ల తేలికపాటి వర్షాలు నమోదు కానున్నట్లు వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఈనెలాఖరు నుంచి ఉష్ణోగ్రతల పెరుగుదల వేగంగా ఉంటుందని ఏప్రిల్ మొదటి వారంలో ఉష్ణోగ్రతలు 40డిగ్రీలు దాటే అవకాశం ఉందని, ఈ సీజన్‌లో గరిష్టంగా 44 నుంచి 46డిగ్రీ సెల్సియస్ మధ్యలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. అదేవిధంగా భూపాలపల్లి, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో వడగాలుల ప్రభావం అధికంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ సీజన్‌లో వడగాలులు కూడా ఎక్కువ రోజులు వీస్తాయని, వాతావరణంలో నెలకొన్న మార్పులుతో అత్యంత చలి, అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు ఐఎండీ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజా వేసవి సీజన్‌పై ప్రాథమిక అంచనాలను ఐఎండీ నేడో, రేపో విడుదల చేయనుంది.

# మీకోసం నరక ద్వారాలు తెరిచి ఉంచుతున్నాం..

మొదటి పేజి తరువాయి

ఈ భీకర వైమానిక దాడులకు ప్రతీకారంగా ఇరాన్ గంటల వ్యవధిలోనే తన ప్రతాపాన్ని చూపించింది. 'ఆపరేషన్ ట్రూ ప్రామిస్-4' పేరుతో ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్ జీసీ) అమెరికా, ఇజ్రాయెల్ స్థావరాలపై విరుచుకుపడింది. శత్రువులకు నరకం అంటే ఎలా ఉంటుందో చూపిస్తామని తీవ్ర హెచ్చరికలు చేసింది.

అమెరికా బేస్‌లే లక్ష్యంగా..

ఖమేనీ మరణం తర్వాత ఇరాన్ ఐదో దశ దాడులను ముమ్మరం చేసింది. కువైట్‌లోని అబ్దుల్లా ముబారక్ ప్రాంతంలో ఉన్న అమెరికన్ నావల్ బేస్‌పై 4 బాలిస్టిక్ క్షిపణులు, 12 డ్రోన్లతో ఇరాన్ దాడి చేసింది. ఈ ఘటనలో బేస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పూర్తిగా ధ్వంసమైందని, పలువురు అమెరికన్ సైనికులు మరణించారని సమాచారం. అటు హిందూ మహాసముద్రంలోనూ ఇరాన్ అలజడి సృష్టించింది. అమెరికా నౌకలకు ఇంధనం సరఫరా చేస్తున్న కంబాట్ సపోర్ట్ షిప్‌పై 'ఖద్ర 380' క్షిపణులతో దాడి చేసింది.మరోవైపు, దుబాయ్‌లోని జెబెల్ అలీ యాంకరేజ్‌లో అమెరికాకు ఆయుధాలు చేరవేస్తున్న నౌకపై కూడా డ్రోన్ దాడులు జరిగాయి. ఈ దాడుల తీవ్రతకు దుబాయ్ ఎయిర్‌పోర్ట్ కార్యకలాపాలు పూర్తిగా స్తంభించిపోయాయి. అంతకుముందు పామ్ ఐలాండ్, బుర్జ్ అల్ అరబ్ ప్రాంతాల్లోనూ దాడులు జరిగినట్లు వార్తలు వచ్చాయి. పర్షియన్ గల్ఫ్ దేశాలతో పాటు ఇరాక్ కుర్దిస్తాన్‌లోని అమెరికా బేస్‌లపై కూడా ఇరాన్ ఎయిర్ ఫోర్స్ బాంబుల వర్షం కురిపించింది.

# ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ ప్రయోగించిన ఆయుధాలు ఇవే!

ఢిల్లీ: అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై జరిపిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'లో అత్యాధునిక, విధ్వంసకర ఆయుధాలను ప్రయోగించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాల మేరకు శనివారం ఉదయం ఈ దాడులు జరిగాయి. ఈ ఆపరేషన్‌లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించినట్లు వెల్లడైంది. ఈ దాడుల్లో ప్రధానంగా 'టోమహాక్' క్రూయిజ్ క్షిపణులు, సరికొత్త 'లూకాస్' సూసైడ్ డ్రోన్లు కీలక పాత్ర పోషించాయి. చరిత్రలోనే అత్యంత సంక్లిష్టమైన ఈ ఆపరేషన్‌లో భూమి, ఆకాశం, సముద్రం నుంచి ఏకకాలంలో లక్ష్యాలను ఛేదించేందుకు ఈ ఆయుధాలను సమర్థంగా ఉపయోగించారు.

టోమహాక్ క్షిపణుల విధ్వంసం

అమెరికా యుద్ధనౌకల నుంచి ప్రయోగించిన టోమహాక్ క్రూయిజ్ క్షిపణులు ఈ ఆపరేషన్‌లో పెను విధ్వంసం సృష్టించాయి. రేథియాన్ కంపెనీ తయారు చేసే ఈ క్షిపణులు సుమారు 1,600 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా అత్యంత కచ్చితత్వంతో ఛేదించగలవు. రాడార్లను తప్పించుకుని, శత్రు రక్షణ వ్యవస్థలను దాటుకుని ప్రయాణించడం వీటి ప్రత్యేకత. సుమారు 13 లక్షల డాలర్ల విలువైన ఒక్కో క్షిపణి, నిర్దేశిత లక్ష్యాన్ని నేరుగా తాకి పూర్తిగా నాశనం చేయగలదు. ఇటీవల యెమెన్‌లోని హౌతీల స్థావరాలపై కూడా అమెరికా వీటిని ప్రయోగించింది.

తొలిసారిగా లూకాస్ సూసైడ్ డ్రోన్లు

ఈ యుద్ధంలో అమెరికా మొట్టమొదటిసారిగా 'లూకాస్' (లో-కాస్ట్ అన్‌మ్యాన్డ్ కంబాట్ ఎటాక్ సిస్టమ్) అనే సూసైడ్ డ్రోన్లను రంగంలోకి దించింది. ఇరాన్ వినియోగించే షాహెద్ డ్రోన్ల తరహాలో తక్కువ ఖర్చుతో వీటిని రూపొందించారు. అరిజోనాలోని స్పెక్టర్‌వర్క్స్ కంపెనీ తయారు చేసిన ఈ డ్రోన్ల విలువ ఒక్కొక్కటి సుమారు 35,000 డాలర్లు మాత్రమే. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత ప్రాచుర్యం పొందిన 'అఫోర్డబుల్ మాస్' (తక్కువ ధరలో భారీ ఉత్పత్తి) వ్యూహంలో భాగంగా వీటిని అభివృద్ధి చేశారు. తక్కువ ఖర్చుతో వేల సంఖ్యలో ప్రయోగించి శత్రువును ఉక్కిరిబిక్కిరి చేసే వీలుంటుంది.

# సీఎం చంద్రబాబును కలిసిన నూతన సీఎస్ సాయి ప్రసాద్

## నూతన సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన సాయి ప్రసాద్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా (సీఎస్) బాధ్యతలు స్వీకరించిన సాయి ప్రసాద్, ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమయ్యారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. సీఎస్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన తొలిసారిగా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సీఎస్ సాయి ప్రసాద్‌కు సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర పరిపాలనా యంత్రాంగానికి అధిపతిగా బాధ్యతలు స్వీకరించినందుకు ఆయనను అభినందించారు. వీరిద్దరి మధ్య కాసేపు భేటీ జరిగింది. మరోవైపు, ముఖ్యమంత్రి కార్యాలయంలో కీలక బాధ్యతలు చేపట్టిన మరో అధికారి కూడా చంద్రబాబును కలిశారు. సీఎంకు ఎక్స్ అఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీగా నియమితులైన విజయానంద్ కూడా ముఖ్యమంత్రి చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

## గల్ఫ్‌లోని కోటి మంది భారతీయుల భద్రత ఆందోళనకరం: ఒవైసీ

ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా దాడులు చేయడాన్ని ఎంఐఎం పార్టీ చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ(ూాయిఒబఒఒఅఅ ాఘ్ఘఅంఅ) తీవ్రంగా ఖండించారు.ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు తక్షణమే ఆపాలి డిమాండ్ చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హత్య అనైతికం, చట్టవిరుద్ధం అని అన్నారు. ఇరాన్‌లో 200 మందికిపైగా మృతి చెందడం బాధాకరమని తెలిపారు.గల్ఫ్‌లోని కోటి మంది భారతీయుల భద్రత ఆందోళనకరం.. ప్రధాని మోడీ స్పందించి వారికి సురక్షితంగా దేశానికి రప్పించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. మరోవైపు అమెరికా, ఇజ్రాయెల్ - ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో గచ్చిబౌలి పోలీసులు అప్రమత్తమయ్యారు.

## ఆరోగ్యశ్రీని పూర్తిగా చంపే కుట్ర: వైఎస్ షర్మిల

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల(ూ ాష్ఘుతీఎఅశ్రీు) తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు."2.5 లక్షల ఆరోగ్య బీమా పచ్చి మోసం. యూనివర్సల్ హెల్త్ స్కీమ్ అంతా బూటకం. ఇది ఆరోగ్యశ్రీని పూర్తిగా చంపే కుట్ర. పేదోడి సంజీవనిని ప్రైవేట్ పరం చేసేందుకే ఖజ అంటూ డ్రామాలు. వైద్యం మీద ప్రభుత్వ భరోసాను లేకుండా చేస్తున్నారు. ప్రైవేట్ భీమా పేరుతో ఆరోగ్యశ్రీని భ్రష్టు పట్టిస్తున్నారు. ఉద్దేశ్య పూర్వకంగా ఆరోగ్యశ్రీని అనారోగ్య శ్రీగా మార్చుతున్నారు. ప్రైవేట్ భీమా భారం తప్పా, లాభం లేదని తెలిసినా చంద్రబాబుకి ఖజ మీద ప్రేమ చావడం లేదు. ట్రస్ట్ విధానంలోనే ఆరోగ్యానికి భరోసా అని తెలిసినా ఇన్సూరెన్స్ కంపెనీలకు రాష్ట్ర ఖజానా దోచిపెట్టాలని చూడటం దుర్మార్గం.

## విద్యుత్ మీటర్ రీడర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

30 రోజుల పని దినాలు కల్పించాలి -- జిల్లా విద్యుత్ శాఖ అధికారికి వినతి



**కోయిలకొండ, మార్చ్ 1 (అఖండ భూమి న్యూస్ ):** జిల్లాలో పనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించి, న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని కోరుతూ ఆదివారం వారు జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా విద్యుత్ శాఖ అధికారి (ఎస్సీ) భీమా నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీటర్ రీడర్లు మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ, మండల, జిల్లా స్థాయిల్లో విధులు నిర్వహిస్తున్న తమకు ప్రతి నెల 30 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తక్కువ పని దినాలతో జీవనోపాధి కష్టమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విధుల సమయంలో తాము కేవలం మీటర్ రీడింగ్ మాత్రమే కాకుండా, లైన్మెన్ పనులు కూడా చేయాల్సి వస్తోందని, విద్యుత్ స్తంభాలు ఎక్కి ప్రమాదకర పరిస్థితుల్లో పనులు నిర్వర్తిస్తున్నామని తెలిపారు. మార్చి 1వ తేదీ నుంచి జిల్లాలోని అన్ని విద్యుత్ మీటర్ రీడర్లు సమ్మెబాట పట్టనున్నట్లు స్పష్టం చేశారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సమ్మెలో కూడా పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ డిమాండ్లను ఆమోదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు మండలాలకు చెందిన విద్యుత్ మీటర్ రీడర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రంజాన్ కానుకలు రెడీ...

జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి వెల్లడి...




**భువనగిరి మార్చి 1.(అఖండభూమి న్యూస్):** రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంజాన్ కానుకగా తోఫా పంపించారని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని జయమ్మ చెప్పారు. ఆదివారం నాడు ఆమె విడుదల చేసిన ఉపకారణంలో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సలహాలోనే ప్రస్తుత సంవత్సరం కూడా ముస్లిం మైనార్టీలకు పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు పూర్తిచేసుకుని, సంతోషంగా రంజాన్ పండుగ జరుపుకోవాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంజాన్ తోఫా పంపించారని తెలిపారు. రంజాన్ సందర్భంగా నిర్వహించే ఇఫ్తార్ విందు తేదీని సైతం ప్రకటిస్తామని అన్నారు. ఆలేరు నియోజకవర్గానికి చెందిన 2 లక్షల మందికి, భువనగిరి నియోజకవర్గానికి మూడు లక్షల మందికి తోఫాలు మంజూరు అయ్యాయని చెప్పారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి, మజీద్ కమిటీ, తమ తమ వార్డులలో ఉన్న నిరుపేదలకు ఈ తోఫాలను అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఇతర వివరాలకు జూనియర్ అసిస్టెంట్ మజీద్ కమిటీలను సంప్రదించాలని సూచించారు....

## మునుగోడు అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని కలిసిన : కాంగ్రెస్ శ్రేణులు...!



**చండూరు మండలం మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.. నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న తమ ప్రియతమ నాయకుడు రాజగోపాల్ రెడ్డిని,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు మరియు ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్, యువజన నాయకులు కురుపాటి నరేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మునుగోడు నియోజకవర్గ రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా,విద్యా రంగంలో విప్లవాత్మక మార్పుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలిపారు..నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతగా ఆయన అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు..ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న క్యామ....



**ఆలేరు మార్చి 1.(అఖండభూమి న్యూస్):** హైదరాబాద్ లోని ఉప్పల్ కు చెందిన గొరిగే బిక్షపతి కురుమ దశదిన కార్యక్రమం ఆదివారం నాడు జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి క్యామ మల్లేష్ హాజరై బిక్షపతి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు....

## పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 12 వ పీఠాధిపతిగా ఏకగ్రీవ ఎన్నిక

బంగారు కిరీటం జపమాలతో సన్మానశీ..



**రంగారెడ్డి మార్చి1 అఖండ భూమి న్యూస్ ప్రతినిధి:** కడప జిల్లా కందిమల్లయాపల్లి మఠం పీఠాధిపతిగా వీరధర్మజ వెంకటాపతినీ 12వ పీఠాధిపతిగా ఎండోమెంట్ అధికారులు. వంశపారపర్య కుటుంబ సభ్యులు. వీరబ్రహ్మేంద్ర స్వామి మఠాన్ని సందర్శించి మాతృమూర్తి ప్రభావతి, కుటుంబ సమేతంగా తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ హరికృష్ణ చారి. కడప జిల్లా కందిమల్లయాపల్లి వీర ధర్మజ వెంకటాధీపతిని కలవడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు. అభిమానులు బ్రహ్మంగారి పేరును పది కాలాలపాటు నిలబెట్టిన మంచి పేరును కొనసాగించాలని ప్రజానీకానికి మేలు జరిగేలా పీఠాధిపతిని కోరుకున్నారు

## మైనార్టీ యువజన విభాగం భవనాన్ని తక్షణమే పూర్తి చేయాలి

బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ జమాల్ డిమాండ్...



**ఆలేరు మార్చి 1.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ కేంద్రంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న మైనార్టీ యువజన విభాగం భవనం పూర్తి చేసేందుకు ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ ఎండి జమాల్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు.

# మేం చిన్ననాడు చదువుకునేటప్పుడు బడిలో కులాల గురించి తెలియదు...!

అన్ని కులాల వాళ్ళం ఒకే బడిలో చదువుకునేవాళ్ళం

మళ్లీ ఇప్పుడు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో కులాలకు అతీతంగా అందరూ కలిసి చదువుకోవచ్చు

దేశంలో ఏ రాష్ట్రంలో చేయలేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ పథకాన్ని తీసుకొచ్చింది

ఈ స్కూళ్లు పూర్తయిన తర్వాత దేశంలోని ప్రతి రాష్ట్రం తెలంగాణ వైపే చూస్తోంది

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మునుగోడు నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు

మునుగోడు లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు భూమి పూజ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి









**ప్రతినిధి కురుపాటి గణేష్ (అఖండ భూమి)మార్చ్ 01మునుగోడు న్యూస్;** మునుగోడులో ని దుబ్బ కాలువ రోడ్డులో 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, టీ జీ ఈ డబ్ల్యు ఐ డి సి ఎండి గణపతి రెడ్డి గార్లతో కలిసి భూమిపూజ చేసారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు.. అనంతరం అందరితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు....

**కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కామెంట్స్...!**

మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో 2500 మంది విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణం చేసుకోవడం శుభపరిణామం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు...!**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆధ్వర్యంలో 79 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ప్రారంభమవుతున్నాయి వీటిలో సుమారు రెండు లక్షల మంది విద్యార్థులు చదువుకోబోతున్నారు మేము చిన్ననాటి చదువుకునేటప్పుడు కులాల గురించి తెలియదు,అన్ని కులాల అన్ని మతాలవారు ఒకే ప్రాంగణంలో చదువుకునేవాళ్లం ఇప్పుడు ఇవి కూడా అలాంటి పాఠశాలే ఈ పాఠశాలలో అన్ని కులాల వారు అన్ని మతాలవారు కలిసిమెలిసి చదువుకోవచ్చు గత ప్రభుత్వం విద్యను గాలికి వదిలేసింది కొందరికి బర్లిచ్చారు కొందరికి గొర్లిచ్చారు కొందరికి చేప పిల్లలు ఇచ్చారు..కానీ నాణ్యమైన విద్యను అందించలేదు విద్య వైద్యాన్ని గత ప్రభుత్వం గాలికి వదిలేసింది

**కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ...!**

దేశంలో ఏ రాష్ట్రంలో చేయలేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ పథకాన్ని తీసుకొచ్చింది,ఈ స్కూళ్ల పూర్తయిన తర్వాత దేశంలోని ప్రతి రాష్ట్రం తెలంగాణ వైపే చూస్తోంది రాబోయే రెండు సంవత్సరాలలో ఈ స్కూలు నిర్మాణం పూర్తి అవుతుంది,గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసింది అవి సీమాంధ్ర కాంట్రాక్టర్లకు లాభమయ్యాయి తెలంగాణ రాష్ట్రంలో 76 లక్షల ముప్పై ఐదువేల 115 మంది విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలో చదువుతున్నారు ప్రైవేట్ సెక్టార్ లో 44 లక్షల మంది విద్యార్థులు చదివితే ప్రభుత్వ సెక్టార్లో 24 లక్షల మంది చదువుతున్నారు విద్య మొత్తం కార్పోరేట్ చేతిలోకి వెళ్ళిపోయింది,కనీసం 50 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ ఇన్స్టిట్యూషన్స్లో చదివే అవకాశం రావాలి బడ్జెట్లో 10 నుండి 15% బడ్జెట్ కేటాయిస్తే సాధ్యమవుతుంది బడ్జెట్లో విద్యకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలి,మునుగోడు నియోజకవర్గంలో 330 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి.. వీటిలో చదివే విద్యార్థుల సంఖ్య 9, 700 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు,మునుగోడులో విద్యావ్యవస్థలో సమూల మైన మార్పులు తీసుకురావాల్సి ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మెస్ చార్జీలను పెంచాం విద్య విషయంలో రాబోయే రోజుల్లో చాలా చేయాల్సి ఉంది హైదరాబాదుకు కూతవేటు దూరంలో ఉన్న మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి లేదు నల్గొండ జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం మునుగోడు నియోజకవర్గం ఈ నియోజకవర్గానికి ఎంతో చేయాల్సి ఉంది మొట్టమొదటి అడుగు ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం..

**నల్గొండ జిల్లా అంటే రాష్ట్ర రాజకీయాల్లో టైగర్ జోన్...!**

నల్లగొండ జిల్లా రాష్ట్ర రాజకీయాలను శాసించే జిల్లా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మునుగోడు నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్న

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారి కామెంట్స్...!**

ఇంటిగ్రేటడ్ స్కూలు ప్రారంభ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గారికి శుభాభినందనలు నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజ్ గోపాల్ రెడ్డి గారు తనవంతు ప్రయత్నం చేస్తున్నారు భవిష్యత్తులో పేద విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యను అందించే ప్రయత్నం జరుగుతుంది,ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో విద్యకు తక్కువ బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి,అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో అరకొర వసతులు ఉన్నాయి విద్యా వైద్యంపై ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి విద్యా వైద్యాన్ని కార్పొరేట్ శక్తులు వ్యాపారంగా మార్చాయి ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కల్పించి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా ప్రభుత్వ పాఠశాలలో టీచర్ల కొరత ఉన్నది నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల రావడం శు భ పరిణామం...

# స్వార్థం వీడి ప్రజా సేవ చేయాలి

ఎల్లవేళల అందుబాటులో ఉంటాం ..

పట్టణాల సమస్యల పరిష్కారం ప్రాధాన్యం ..

కామారెడ్డి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మేయర్, చైర్ పర్సన్,కౌన్సిలర్ల కు ఘన సన్మానము







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 1 (అఖండ భూమి న్యూస్);** ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యాక స్వార్థం వీడి ప్రజా సేవ చేయాలనీ ప్రజలకు సేవ చేయడంలోనే సంతోషం ఉందని నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి కరాటే రమేష్ ముదిరాజ్ అన్నారు. నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి రమేష్, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, నిజామాబాద్ కార్పొరేటర్, కామారెడ్డి ఏడుగురు కౌన్సిలర్లు, బాన్సువాడ, ఎల్లారెడ్డి కౌన్సిలర్లకు ఆదివారం నాడు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. సన్మాన సభలో నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి మాట్లాడుతూ ప్రజలకు పట్టణవాసులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేయడంలో సంతోషం ఉందన్నారు. నిజామాబాద్ కామారెడ్డి పట్టణాల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తామన్నారు. సమాజ సేవ చేసే వారికి ఓటమి ఉండదన్నారు. రూపాయి ఖర్చు లేకుండా సేవ చేయడంతో మేయర్ పీఠం ముదిరాజ్ బిడ్డగా అవకాశం వచ్చిందని నిజామాబాద్ మేయర్ ఉమారాణి కరాటే రమేష్ అన్నారు. సేవ చేయడం ఆపదలో ఉన్న వారిని ఆదుకునే అవకాశం ప్రజాప్రతినిధులుగా తమకు వస్తుందని, కాంగ్రెస్ పార్టీ అండతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహేష్ గౌడ్ షబ్బీర్ అలీ సహకారంతో మేయర్ మున్సిపల్ చైర్మన్ పదవులు వచ్చయన్నారు. పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తామన్నారు. ముదిరాజులను బీసీ డీ నుండి ఏ గ్రూపు ఏ గ్రూపులోకి మార్చాల్సిన అవసరం ఉందన్నారు. సామాన్య గృహిణి అయిన తనకు కీలకమైన ముఖ్యమైన నిజామాబాద్ మేయర్ పదవి దొరకడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తామన్నారు. స్వార్థం లేకుండా సేవలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సామాన్యులకు గృహిణులకు కీలక పదవులు దొరకడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమనీ నిజామాబాద్ మేయర్ ఉమారాణి రమేష్ అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణ సమస్యల పరిష్కారానికి శ్రద్ధ వహిస్తానన్నారు. నిజామాబాద్ మేయర్ పేరు తన పేరు ఉమారాణి కావడం, ఇద్దరం నిజామాబాద్ కు కామారెడ్డికి ప్రథమ పౌరురాలు కావడం యాదృచ్ఛిక మన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున మేయర్ చైర్ పర్సన్ పదవులు పొందడం సంతోషమని కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఉమారాణి అన్నారు. కామారెడ్డి పట్టణాన్ని కులమతాలకతీతంగా అభివృద్ధి చేస్తామన్నారు. విద్యతో జాతి అభివృద్ధి జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షులు మహేష్ గౌడ్ అడ్వైజర్ షబ్బీర్ ల సహకారంతో తమకు పదవులు కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ అన్నారు. ముదిరాజులలో సంఘటితం, ఐక్యత కావాల్సిన అవసరం ఉందన్నారు. అత్యధిక ముదిరాజులు పేదలన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తామన్నారు. నిజామాబాద్ మేయర్ ఉమారాణి రమేష్, నిజామాబాద్ కార్పొరేటర్ మటము పవన్, కామారెడ్డి ఏడుగురు కౌన్సిలర్లు పిట్ల వేణుగోపాల్, గేరిగంటి స్వప్న లక్ష్మీనారాయణ, కాళ్ల రాజమణి గణేష్, దాకి అరవింద్, సునుగురి భాను ప్రకాశ్, బాన్సువాడ కౌన్సిలర్ లింగమేశ్వర్, ఎల్లారెడ్డి కౌన్సిలర్ దుంపల మంజుల శంకర్ లకు కామారెడ్డి పట్టణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. మూడు ముదిరాజ్ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ముదిరాజ్ ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్, నీలకంఠం జిల్లా అధ్యక్షులు భూపాల్ విజయానంద్, బట్టు విట్టల్, పట్టణ అధ్యక్షులు కాళ్ల గంగారాజు, ప్రధాన కార్యదర్శి దుబ్బాక ప్రసాద్, ముదిరాజ్ సంఘ నాయకులు పిల్లి మల్లేష్, చింతల రమేష్, గోలివాడ శంకర్, గోలివాడ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న హంతక దాడులను తిప్పి కొట్టండి

సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పిలుపు....



**కాలేరు మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** ఇరాన్ దేశంపై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు చేస్తున్న దాడులను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ చెప్పారు. ఆదివారం నాడు ఇరాన్ దేశంపై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు సాగిస్తున్నాను హంతక దాడులను ఖండిస్తూ మీ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేస్తూ, అమెరికా, ఇజ్రాయిల్ దేశాల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకపక్క చర్చలు అంటూనే అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు నమ్మకద్రోహానికి పాల్పడుతూ ఇరాన్, మధ్యప్రాచ్యంలో అగ్నిగుండంగా మార్చుతూ ప్రజలపై, పాఠశాలలను, విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని హంతకు దాడులకు పాల్పడడం అమానవీయమైన చర్యగా అభివర్ణించారు. ఇప్పటికే మూడో ప్రపంచ దేశాల అంతర్గత విషయాలలో జోక్యం చేసుకుంటూ, ప్రపంచ దేశాల ప్రజలకు తీరని అన్యాయానికి పాల్పడుతున్న అమెరికా ఇటీవల వెనిజులాలలో ఆ దేశ అధ్యక్షున్ని, ఆయన సతీమణిని కిడ్నాప్ చేయడం, పాలస్తీనపై ఇజ్రాయిల్ ద్వారా ఎడతెరిపి లేకుండా దాడులు చేస్తూ, ఆ దేశ ప్రజలను ఊచ కోత కోస్తూ, రక్తం మరిగిన పులిలా గాండ్రించడం ప్రపంచ దేశాలు, ప్రజలు ఈ వ్యవహారాన్ని భవిష్యత్తులో పెద్ద ఎత్తున ప్రమాదం ఉందని భావించాలని సూచించారు. అమెరికా సామ్రాజ్యవాదం ఆయా దేశాలపై సాగిస్తున్న అంతకదారులకు వ్యతిరేకంగా అన్ని దేశాల ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆర్ సీత, మదనపల్లి ఉప సర్పంచ్ పద్మ శశిరేఖ, పిఓ డబ్లు జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు సుగుణ, ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల బాల మల్లేష్, నాయకులు మాలోత్ మోతిలాల్, తమ్మడి మాధవి, గడ్డం పద్మ, ఇక్కిరి మాధవి, కొమ్మిడి లత, తమ్మడి రమేష్, కుర్రి మార్కండేయ, గడ్డం సత్తి, తదితరులు పాల్గొన్నారు....

## క్రీడల ద్వారానే మానసిక ఉల్లాసం

మున్సిపల్ కౌన్సిలర్ కళ్యాణి...





**ఆలేరు మార్చి 1.(అఖండభూమి న్యూస్):** శ్రీనాథ్ ద్వారానే యువతలో మానసిక ప్రశాంతత, శారీర దారుఢ్యం అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ కౌన్సిలర్ బీజని కళ్యాణి మధు అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రానికి చెందిన బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్, వాలీబాల్, బ్యాట్మెంటన్, టాలెంట్ టెస్ట్, చెస్, క్యారం పోటీలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ కలిసి, టాస్ వేసి, క్రీడలను ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం మాట్లాడుతూ ఈ క్రీడల ద్వారా యువత తమలో దాగివున్న సృజనాత్మక క్రీడా దృక్పథాన్ని బయట ప్రపంచానికి చాటి చెప్పి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ యూత్ అధ్యక్షులు సీస శివకుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి సరాబు సంతోష్ కుమార్, యువజన విభాగం నాయకులు కాసుల బాధ శశి ప్రీతం అలియాస్ బన్నీ, బజరంగ్ యూత్ సభ్యులు మార్గం క్రాంతి, బరిగే వెంకటేష్, గడ్డల ఉదయ్, క్రీడాకారులు, క్రీడా అభిమానులు, తదితరులు పాల్గొన్నారు....

## రవీందర్ లేని లోటు న్యాయవాదులకు, ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



**భువనగిరి మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది, ఉమ్మడి నల్లగొండ జిల్లా అఖిలభారత లాయర్స్ యూనియన్ నాయకులు సంగు రవీందర్ లేని లోటు న్యాయవాదులకు, ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని అఖిలభారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు సంగు రవీందర్ పదకొండవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన విద్యార్థి దశ నుండి చేసిన పోరాటాలను గుర్తు చేశారు. అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిన రవీందర్ ప్రజల నోట్లో నాలుకల ప్రజలతో మమేకం అవుతూ, ప్రజలను పోరాటాల వైపు నడిపించడంలో చూపిన ఎగువ నేటి యువతరానికి ఆదర్శంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల సీనియర్ నాయకులు గద్దె నరసింహ, నాయకులు కొండమడుగు నరసింహ, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాయ కృష్ణ, వెంకటేష్, జేల్లెల పెంటయ్య, గంధమల్ల మాతయ్య, కొండమడుగు నాగమణి, తదితరులు పాల్గొన్నారు....

# ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల ఆశయాల సాధన కోసం ముందుకు సాగుదాం

### ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు చంద్ర స్వామి....





**ఆలేరు మార్చి 1.(అఖండభూమి న్యూస్):** రాజ్యాంగబద్ధంగా అమలు అవుతున్న ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరించాలని, ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో బిల్లు పెట్టి, చట్టబద్ధత కల్పించకుండా ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ, తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న కాలంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీలను నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీపై మాదిగలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం గాంధీ భవనం పై దాడి చేసిన ఘటనలో ప్రమాదవశాత్తు 90% కాలి, తీవ్రంగా గాయపడి మృతి చెందిన ఎమ్మార్పీఎస్ మాదిగ జాతి యుద్ధ వీరులైన పొన్నాల సురేందర్ మాదిగ, దామోదర్ మాదిగ, మహేష్ మాదిగ, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిలో భాగంగా పోలీసుల లాటించార్జ్ లో గాయపడి మృతి చెందిన భారతీయ మాదిగ ల ఆశయ సాధన కోసం ఎమ్మార్పీఎస్ నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు ఆదివారం నాడు ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగ అమరవీరుల సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఎస్సీ వర్గీకరణ పై తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఖరి నిరసనగా గాంధీభవన్ పై దాడి జరిగిందని గుర్తు చేశారు. ఈ దాడిలో ప్రమాదవశాత్తు కాలి మార్చి ఒకటవ తేదీన మాదిగ అమరవీరులు మరణించారని చెప్పారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో 2017 నవంబర్ 6న ఎస్సీ వర్గీకరణ పై తెలంగాణ ముఖ్యమంత్రి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త ఉద్యమం కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన నిరసన కార్యక్రమంలో పోలీసులు విచక్షణ సహితంగా లాఠీచార్జి చేయడంతో గాయపడి, స్పృహ తప్పి మరణించిన దర్శనాల భారతీ మాదిగ మరణించారని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు అవుతుందంటే అది ఎంతోమంది మాదిగ అమరవీరుల, ఉద్యమకారుల, మిలటెంట్, ప్రజా పోరాటాల త్యాగ ఫలితమేనని అన్నారు. తెలంగాణలో ఎస్సీలకు కొనసాగిస్తున్న 15 శాతం రిజర్వేషన్లను జనాభా నిష్పత్తి ప్రకారంగా పెంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో మాదిగ, మాదిగ ఉప కులాలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని విజయవంతం చేసేందుకు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన మాదిగ అమరవీరులకు, ఉద్యమకారులకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కందుల నరసింగరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు పుల్లూరు రవి మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ ఎఫ్ మండల నాయకుడు గ్యార బిక్షపతి మాదిగ, తక్కెళ్ళ బాలరాజు మాదిగ, కోనూరి దుర్గాప్రసాద్ మాదిగ, సుంచు బాలయ్య మాదిగ, వెల్లండి ఎల్లయ్య మాదిగ, కందుల దిలీప్ కుమార్ మాదిగ, బొల్లం రమేష్ మాదిగ, గూడపు ఉదయ్ మాదిగ, కళ్లెపు కేశవులు మాదిగ, పంగ దశరథ మాదిగ, బర్రె ప్రభాకర్ మాదిగ, గుండ్లగూడెం సంపత్ మాదిగ, పల్లెర్ల అంజయ్య మాదిగ, పుల్లూరి వినోద్ మాదిగ, గంధ మల్ల కమలాకర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు....

# గండీడ్‌లో రాజకీయ రంగు గట్టిగా

### కొమ్మిరెడ్డిపల్లి నుంచి ఎంపీటీసీ ప్రపోజల్లో టైగర్ రవీంద్ర

**గండీడ్, మార్చి 01 (అఖండ భూమి న్యూస్ ):** గండీడ్ మండల రాజకీయాలు మళ్లీ చురుగ్గా మారుతున్నాయి. మండలంలోని కొమ్మిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు టైగర్ రవీంద్ర ఎంపీటీసీ ప్రపోజల్లో ఉన్నారన్న వార్తలతో స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చలు జోరందుకున్నాయి. అధికారిక ప్రకటన ఇంకా వెలువడకపోయినా, గ్రామస్థులతో సంప్రదింపులు కొనసాగుతున్నాయన్న సమాచారం అందుతోంది. గ్రామాభివృద్ధే లక్ష్యమంటూ ప్రజల్లోకి వెళ్తున్న రవీంద్రకు యువత, రైతు వర్గాల్లో ఆదరణ పెరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. తాగునీటి సమస్య, కాలువల నిర్మాణం, అంతర్గ్రామ రహదారుల మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలపై గతంలోనే అధికారుల దృష్టికి తీసుకెళ్లిన నాయకుడిగా ఆయనకు గుర్తింపు ఉందని గ్రామ పెద్దలు అభిప్రాయపడుతున్నారు. "గ్రామ సమస్యలను దగ్గరగా తెలుసుకుని పరిష్కారం దిశగా కృషి చేయడం నా బాధ్యత" అని రవీంద్ర తన సన్నిహిత వర్గాలతో చెప్పినట్లు తెలుస్తోంది. ఎంపీటీసీగా అవకాశం దక్కితే మండల పరిధిలో గ్రామానికి మరింత అభివృద్ధి నిధులు సాధించడంతో పాటు పాఠశాలల బలోపేతం, ఆరోగ్య సేవల విస్తరణ, రైతులకు పథకాల సక్రమ అమలు, మహిళా సంఘాల ప్రోత్సాహం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తానని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే గ్రామంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. పలు వర్గాలు తమ తమ అంచనాలు వేసుకుంటుండగా, టైగర్ రవీంద్ర ప్రపోజల్‌పై ఆసక్తి పెరుగుతోంది. గండీడ్ మండలంలో ఈసారి ఎంపీటీసీ ఎన్నికలు ఉత్కంఠభరితంగా మారే అవకాశాలున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. కొమ్మిరెడ్డిపల్లిలో మొదలైన ఈ రాజకీయ కదలికలు మండలవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. చివరకు ప్రజాభిప్రాయం ఏ దిశగా మొగ్గుతుందో వేచి చూడాల్సి ఉంది.



# ఎస్సీ వర్గీకరణ సాధనకు అమరుల త్యాగాలు ప్రేరణ

### మహబూబ్‌నగర్‌లో మాదిగ వీరుల దినోత్సవం ఘనంగా నిర్వహణ



**మహబూబ్‌నగర్, మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** ఎస్సీ వర్గీకరణ కోసం దీర్ఘకాలంగా సాగుతున్న ఉద్యమంలో త్యాగం చేసిన మాదిగ అమరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 1న మహబూబ్‌నగర్‌లో భావోద్వేగ వాతావరణంలో ఘనంగా నివాళు లర్పించారు. స్థానిక జగ్జీవన్ రామ్ సర్కిల్లో, తెలంగాణ చౌరస్తా వద్ద ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహం సమీపంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా బాధ్యుడు మైలవరం శ్రీరాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ స్మారక కార్యక్రమంలో అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, రెండు నిమిషాల మౌనం పాటించి ఘన నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మాదిగ సమాజం ఎన్నో ఏళ్లుగా నిరంతర పోరాటం సాగిస్తున్నదని పేర్కొన్నారు. ఈ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాలు సమాజానికి దారిదీపమని, వారి ఆశయాలను సాధించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. సామాజిక న్యాయం కోసం సాగుతున్న ఈ పోరాటం కేవలం ఒక వర్గానికి సంబంధించినది కాదని, సమాన హక్కుల సాధనకు సంబంధించినదని వక్తలు అభిప్రాయపడ్డారు. ఎస్సీ వర్గీకరణ అమలు ద్వారా అట్టడుగు వర్గాలకు నిజమైన న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వాలు ఈ సమస్యను మరింత ఆలస్యం చేయకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయి నాయకుడు ఎనుముల వెంకటస్వామి, సీనియర్ నాయకుడు బోయపల్లి నర్సింలు, రాష్ట్ర అధ్యక్షుడు శిరసనోళ్ల బాలరాజు, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పగిడ్యాల్ బోరు కృష్ణయ్యతో పాటు బొక్కి రాములు, జాజిమొగ్గ నర్సింలు, కొడుపర్తి రాములు, జయన్న, కొమ్ము కొండన్న, పోలకంపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అమరుల త్యాగస్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లుతూ ఎస్సీ వర్గీకరణ సాధన వరకు ఉద్యమం నిరంతరంగా కొనసాగిస్తామని నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా "అమరుల త్యాగాలు చిరస్థాయి" అంటూ నినాదాలు చేశారు.

## వికారాబాద్‌లో ప్రముఖుల పర్యటనల సందర్భంగా రవాణా మళ్లింపులు

### జిల్లా పోలీసు అధికారి స్నేహ మెహ్రా ప్రకటన



**వికారాబాద్, మార్చి 01. అఖండ భూమి న్యూస్ :** వికారాబాద్ పట్టణం మరియు అనంతగిరి ప్రాంతాల్లో రేపు ప్రముఖుల పర్యటనల నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా పోలీసు అధికారి స్నేహ మెహ్రా తెలిపారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరులు ఈ పర్యటనలో పాల్గొననున్నారని వెల్లడించారు. శాంతి భద్రతలు, ప్రజల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. వికారాబాద్ నుంచి తాండూరు వైపు అనంతగిరి గుట్ట మార్గంగా వెళ్లే వాహనాలు, అలాగే తాండూరు నుంచి వికారాబాద్‌కు అదే మార్గంలో వచ్చే వాహనాలను తాత్కాలికంగా మళ్లిస్తున్నట్లు తెలిపారు. బుగ్గ రామలింగేశ్వర స్వామి రహదారి మరియు మెరినాట్స్ మీదుగా జైదుపల్లి వెళ్లే మార్గాలను ప్రత్యామ్నాయ రహదారులుగా వినియోగించాలని సూచించారు. వాహనదారులు పోలీసుల సూచనలు పాటిస్తూ సహకరించాలని కోరారు. ఇక పట్టణంలోని కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను తీసుకువచ్చే, తీసుకెళ్లే వాహనాల కోసం కళాశాల ప్రాంగణం వెలుపల ప్రత్యేక వాహన నిల్వ స్థలం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో రవాణా నియంత్రణ కోసం ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రజలు రవాణా మళ్లింపులను గమనించి భద్రతా సూచనలు పాటించాలని, ఏవైనా సందేహాలుంటే సమీప పోలీసు కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా పోలీసు అధికారి విజ్ఞప్తి చేశారు.

## పఠాన్ సమద్ ఖాన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు,

### ప్రత్తిపాటి సమక్షంలో కేక్ కట్ చేసి ఆశీస్సులు అందుకున్న సమద్ ఖాన్



**చిలకలూరిపేట మార్చి 01 (అఖండ భూమి న్యూస్);** చిలకలూరిపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ 45 వ జన్మ దినాన్ని పురస్కరించుకొని, తెలుగుదేశం పార్టీ శ్రేణులు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా మాజీ మంత్రివర్యులు, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నివాసం వద్ద పట్టణ పార్టీ విభాగం, 19 వ వార్డు తెలుగుదేశం, తెలుగు మహిళా విభాగం, మైనారిటీ సెల్ విభాగం వారు ఏర్పాటు చేసిన కేకు లను ప్రత్తిపాటి పుల్లారావు సమక్షంలో సమద్ ఖాన్ కట్ చేయడం జరిగింది. అనంతరం ప్రత్తిపాటి పుల్లారావు సమద్ ఖాన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీర్వదించారు. అనంతరం మార్కెట్ యార్డు చైర్మన్ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ రఫానీ, మూడు మండల పార్టీ అధ్యక్షులు శుభాకాంక్షలు అందజేయడం జరిగింది.

## విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జీకే కరస్పాండెంట్ చెన్నకేశవులు



**మాచవరం మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** మాచవరంలోని జీకే పబ్లిక్ స్కూల్లో 27వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆటల పోటీ నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ గంధం చెన్నకేశవులు బహుమతులను అందజేశారు గత 27 సంవత్సరాలుగా మాచవరం మండలంలో మెరుగైన విద్యతో పాటు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట వేసిన జీకే విద్యాసంస్థలు సేవలు మరువలేమని పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గంధం శ్యామ్ కుమార్ ఉపాధ్యాయులు వెంకటరావు,ఆంజనేయులు, పతి ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పట్ల ఫ్రెండ్లీ ఎమ్మెల్యేగా యరపతినేని శ్రీనివాసరావు

### ఏపీ ఆర్ ఎస్ ఏ అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు





**మాచవరం మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** ఉద్యోగుల పట్ల ఫ్రెండ్లీ ఎమ్మెల్యేగా కూడా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అని పల్నాడు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు మాచవరం తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు అన్నారు. గురజాల నియోజకవర్గం లో ప్రభుత్వ ఉద్యోగుల పట్ల వారి కుటుంబ సభ్యుల పట్ల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఎంతో ఆదరణ ఆప్యాయతతో వ్యవహరిస్తారన్నారు ఈ నియోజకవర్గంలో ఏ అధికారి పదవి విరమణ పొందిన లేదా బదిలీ అయిన నియోజకవర్గ స్థాయిలో మనల్ని పొందిన వారి సేవలను గౌరవిస్తూ సొంత ఖర్చులతో అభినందన సభ ఏర్పాటు చేయటం ఎంతో గొప్ప విశేషం అన్నారు అమరావతి పలనాడు జిల్లా సంఘం మరియు నియోజకవర్గంలోని రెవెన్యూ ఉద్యోగులు తమ వర్షాన్ని వ్యక్తం చేస్తూ ఉద్యోగుల పట్ల ఇంతటి గౌరవం ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే యరపతినేనికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## కంప చెట్లను తొలగించి, దారిని క్రమబద్ధీకరించిన మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి.....





**ఆలేరు మార్చి 1.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు లో గల క్రాంతి నగర్ లో దారికి అడ్డంగా పెరిగిన కంపచెట్లను మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు ఆదివారం నాడు జెసిబి సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే, వెంటనే పరిష్కరించేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాము శివ, కాలనీవాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** పేదలకు అండగా ఉండేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలను అందిస్తుందని దోమకొండ మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్. , జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి లు అన్నారు. మండలంలోని చింతమాను పల్లి గ్రామంలో నీల లక్ష్మీ -నవీన్ కు చెందిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ పేదల పక్షాన ఉంటుందన్నారు. ఇల్లు లేని నిరుపేదలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ ఆదేశానుసారం తాము ఈ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ముత్యంపేట సర్పంచ్ అక్షర శ్రీనివాస్ ,డైరెక్టర్ గోపాల్ రెడ్డి, సీతారాశీ మధు. శంకర్ రెడ్డి, సంజీవరెడ్డి,శేఖర్, లావణ్య, బాలమణి, అబ్రా బోయిన రాజేందర్, షమ్మీ బాల్ నర్సు సా్రా రాజు.తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడైన నీల లక్ష్మీ నవీన్ కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు బట్టలు పెట్టి గౌరవించారు.

## జెడ్పి డిప్యూటీ సీఈఓకు పదవీ విరమణ సన్మానం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా పరిషత్ డిప్యూటీ సిఈఓగా పనిచేసిన కే రాజ్ వీర్ కు ఆదివారం దోమకొండ సర్పంచ్ ఐరేణి నర్సయ్య, మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్ పదవీ విరమణ సన్మానం చేశారు. డిచ్ పల్లి ఎంపీడీవోగా విధులు నిర్వహించి, గత నాలుగు రోజుల క్రితం జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ గా పదోన్నతి పొందారు. వీడీవోగా ఉద్యోగంలో చేరి, అంచెలంచెలుగా జెడ్పి డిప్యూటీ సీఈఓ వరకు సేవలందించారని వారన్నారు. ప్రభుత్వ పథకాలు అమలు, ప్రజా సేవలో ఆయన చేసిన కృషిని కొనియాడారు. గ్రామం నుండి జిల్లా స్థాయి అధికారిగా ఎదగడం గ్రామానికే గర్వకారణం అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మర్రి శేఖర్, అబ్రబోయిన రాజేందర్, నేతుల సుధాకర్, పిన్నెం రామచంద్రం, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ అమరవీరుల కు నివాళులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా మున్సిపల్ ముందున్న అంబేద్కర్ విగ్రహం ముందు మాదిగ అమరవీరులకు ఆదివారం నివాళులు అర్పించారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 1994 ప్రారంభించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి లో అమలువీరులైన మాదిగ జాతి బిడ్డలకు మార్చి 1న అమరుల దినోత్సవం గా మందకృష్ణ మాదిగ ప్రకటించి సంగతి తెలిసిందే మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లాలో కామారెడ్డి మున్సిపల్ దగ్గర అమరులఅ దినోత్సవం ఘనంగా జరిపారు. వారి మరణాల పట్ల దీగబ్బందు వ్యక్తం చేస్తూ వారి ఆశయాలు కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ నాయకులు రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్ట వెంకట్ రాములు కొనియాడారు. వారి త్యాగాలు మరువలేనిది అని మాదిగలకు మాదిగ బిడ్డలకు పునర్జన్మ లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్తి గారి లక్ష్మి, బట్టల వెంకట్ రాములు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి కొత్తల. యాదగిరి, ధ్యామని భూపతి ,కొత్తూరు. సాయిలు, శైలజ, రేణుక, వాసు తదితరులు పాల్గొన్నారు.

## మాందాపూర్ గ్రామ పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ సంబరాలు

### ఘనంగా ఆత్మీయ సమ్మేళనం..

### స్నేహబంధాలు బలోపేతం..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలోని ఇంద్రప్రస్థ వెంచర్‌లో బిబిపేట మండలం మాందాపూర్ 2000--2001 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల స్నేహ బంధాన్ని సిల్వర్ జూబ్లీగా ఘనంగా జరుపుకున్నారు. ఆత్మీయ వాతావరణంలో నిర్వహించిన ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఉత్సాహభరితంగా సాగింది. పావు శతాబ్దం తర్వాత కలుసుకున్న సహాధ్యాయులు పాఠశాల రోజుల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. చిన్ననాటి స్నేహాలు, గురువుల బోధనలు, ఆడిపాడిన క్షణాలను తలుచుకుంటూ నవ్వులు పూయించారు. కొందరు తమ అనుభవాలను పంచుకుంటూ జీవిత ప్రయాణంలో స్నేహం ఎంత విలువైనదో వివరించారు.కార్యక్రమం సందర్భంగా పరస్పరం సన్మానాలు, స్మృతిచిహ్నాల అందజేత, కేక్ కటింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. భవిష్యత్తులో ప్రతి ఐదేళ్లకోసారి ఇలాంటి సమావేశాలు ఏర్పాటు చేసి స్నేహబంధాలను మరింత బలపరచాలని నిర్ణయించారు.స్నేహం అనే బంధం కాలాన్ని దాటిపోతుందని ఈ సిల్వర్ జూబ్లీ సమ్మేళనం మరోసారి చాటి చెప్పింది.ఈ కార్యక్రమంలో అంకన్న గారి గంగాధర్ గౌడ్, చింతకుంట సుధాకర్ రెడ్డి, గజ్వేల్ విజయ్ కుమార్, యాచం సంతోష్ కుమార్, గజ్వేల్ ఉదయ భాస్కర్, గురజాల సంతోష్ కుమార్, అయిత భాస్కర్, గంగమని, స్రవంతి, రజిత, సరిత, పెద్ద ధనలక్ష్మి, చిన్న ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నెలరోజుల పాటు ఆంక్షలు

### మహబూబ్ నగర్ జిల్లాలో పోలీసు చట్టం అమలు



**మహబూబ్ నగర్, మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో శాంతి భద్రతలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు మార్చి 1వ తేదీ ఉదయం 6 గంటల నుంచి మార్చి 31వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు పోలీసు చట్టంలోని 30, 30(ఎ) సెక్షన్లు అమల్లో ఉంటాయని జిల్లా పోలీసు అధికారి డి. జానకి వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రజా శాంతి భద్రతలకు భంగం కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కాలంలో పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ప్రజాధనానికి నష్టం కలిగించే విధంగా లేదా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరూ పాల్పడకూడదని హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించి శాంతి వాతావరణాన్ని కొనసాగించాలన్నారు. ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీసు అధికారి స్పష్టం చేశారు.

## వేట్లపాలెం అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రులు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




**కాకినాడ జిల్లా: మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** సామర్లకోట మండలం వేట్లపాలెం బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన భారీ పేలుడు ఘటనపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం , కేంద్ర ప్రభుత్వం భారీ పరిహారాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా బాణసంచా ప్రమాద బాధితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా చెక్కులను హోంమంత్రి వంగలపూడి అనిత, జిల్లా ఇన్చార్జి మంత్రి నారాయణ, జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, రాజ్యసభ సభ్యులు సానా సతీష్, అమలాపురం పార్లమెంటు సభ్యులు హరీష్ బాలయోగి ఆదివారం వారి గృహాలకు వెళ్లి చెక్కులను అందించారు. సామర్లకోట మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ఆయా కుటుంబాల ఇళ్లకు వెళ్లి చెక్కులను అందించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.20 లక్షలు, కేంద్రం రూ.2 లక్షల పరిహారాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆయా కుటుంబాలను పరామర్శించిన మంత్రులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.. ప్రమాద బాధితుల కుటుంబాలకు అండగా ఉంటామని బాధితులకు హామీ ఇచ్చారు.

# బైక్ ప్రమాదంలో యువకుడు మృతి



**కొయ్యూరు అల్లూరి జిల్లా మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** బైక్ ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. కొయ్యూరు మండలం కినపర్తి పంచాయతీ గాదిగుమ్మి సెంటర్లో బైక్ ప్రమాదంలో వర్షం పేట గ్రామానికి చెందిన చెదల గణేష్ (25 ) మృతి చెందారు. గాదిగుమ్ము నుండి వ్యక్తిగత అవసరాల రేఖ రామరాజుపాలెం వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో టోల్గేట్ సమీపంలో గల డ్రైనేజీని ఢీకొని ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొట్టడంతో సంఘటనా స్థలంలోనే మృత్యువాత పడ్డారు ఈ విషయం తెలుసుకున్న కొయ్యూరు పోలీసులు మృతి చెందిన వ్యక్తిని పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిషోర్ వర్మ తెలిపారు

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని భారీ ర్యాలీ

మహిళలకు వివిధ సమస్యలపై అవగాహన కల్పించిన సీఐ శ్రీనివాసరావు




**కొయ్యూరు అల్లూరు జిల్లా మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** మహిళలు భద్రత కోసం పోలీస్ శాఖ నిరంతరం కష్టించి పని చేస్తుందని సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పోలీసులు కేజీబీవీ పాఠశాల విద్యార్థులు కలసి గుడ్లపల్లి సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళా సాధికారత బాల్యవివాహాలు నిరోధం గంజాయి వ్యతిరేక కార్యక్రమాలపై వివరించారు మహిళల్లో గౌరవం భద్రత సామాజిక బాధ్యత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ బహుత్రమైన కార్యక్రమానికి మండలంలో మహిళల నుండి విశేష స్పందన రావడం అభినందనీయమని ఆయన అన్నారు. అలాగే గంజాయి వంటి మహమ్మారి వాటి జోలికి వెళ్లి బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని హితోపలికారు ఇలాంటి కేసుల్లో ఇరుక్కుని జైల్లో మగ్గుతున్నారని వివరించారు ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల సిబ్బంది కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ ఎస్సై శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## బొబ్బిలి వారి రజస్వల వేడుకలో పాల్గొన్న యువ నాయకులు బండారు సంజీవ్



**ఆలమూరు,మార్చి 1(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామం శ్రీ రామ్ నగర్ కాలనీలో బొబ్బిలి గోవింద్ కుమార్తె రజస్వల వేడుకలో పాల్గొన్న యువ నాయకులు బండారు సంజీవ్ ఆయన వెంట ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో అవసరం,డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు



**ఆలమూరు,మార్చి 1(అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం ఆలమూరు గ్రామం స్థానిక ఆంజనేయ స్వామి గుడి వెనుక ఉన్న ఎం.పి.పి.యు.పి స్కూల్ గ్రౌండ్‌లో 'వారియర్ మాంక్స్ కుంగ్‌ఫూ అకాడమీ' ఆధ్వర్యంలో నూతనంగా కుంగ్‌ఫూ, కిక్ బాక్సింగ్ మరియు కరాటే శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు చేతుల మీదుగా శిక్షణను ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు మాట్లాడుతూ నేటి రోజుల్లో ప్రతి ఒక్కరూ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలకు ఇది ఆత్మరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని, దీనివల్ల శారీరక దృఢత్వంతో పాటు జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని తెలిపారు. ఇటువంటి విద్యలను నేర్చుకోవడం వల్ల యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటారని సూచించారు. గ్రామస్తులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని పిల్లలకు మార్షల్ ఆర్ట్స్ నేర్పించాలని కోరారు.?అనంతరం అకాడమీ సభ్యులు ముఖ్య అతిథి డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారియర్ మాంక్స్ అకాడమీ ప్రతినిధి లంకే వెంకటరెడ్డి, సీనియర్ మాస్టర్ నార్గని సెంథిల్ కుమార్, సీనియర్ విద్యార్థులు చింతా చిరంజీవి, ఆకుల శ్రీనివాస్, సంతోష్, నానిబాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ శిక్షణ ప్రతిరోజూ సాయంత్రం 6:00 గంటల నుండి 7:30 గంటల వరకు జరుగుతుందని కోచ్ మాస్టర్ కత్తి సత్తిబాబు తెలియజేశారు. ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గోపిక పూర్ణిమకు జమియతుల్ ఉలమా హింద్ 25 వేల ఆర్థిక సహాయం



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** తలలో క్యాన్సర్ గడ్డతో బాధపడుతున్న యర్రగొండపాలెంకు చెందిన నారాయణ కుమార్తె గోపిక పూర్ణిమ ఆరోగ్యం బాగుకోసం యర్రగొండపాలెం జమియతుల్ ఉలమా ఎ హింద్ ఆధ్వర్యంలో ముస్లిమ్ మతపెద్దలు, సోదరులు 25000/రూపాయలు ఆర్థిక సహాయం ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా మౌలానా మహమ్మద్ హిదాయతుల్లా మాట్లాడుతూ పట్టణానికి చెందిన తొమ్మిదేళ్ల చిన్నారి గోపిక పూర్ణిమ చదువుతు, ఆడుకునే వయస్సులో, క్యాన్సర్ మహమ్మారిభారిన పడటం బాధాకరమని, పూర్ణిమ వైద్యంపొంది త్వరగా కోలుకోవాలని అల్లాను ప్రార్థిస్తున్నామని అన్నారు. ముస్లిమ్ యూత్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ చిన్నారి పూర్ణిమ ఆరోగ్యం బాగుపడేందుకు కుల మతాలకు అతీతంగా అందరు ముందుకు వచ్చి ఆర్థికంగా ఆదుకోవడం అభినందనీయమని అన్నారు.అనంతరం పవిత్ర మక్కా నుండి వచ్చిన జం జం పవిత్ర నీటిని పూర్ణిమ సేవించడం కోసం అందజేశారు ఈ కార్యక్రమంలో మౌలానా మహమ్మద్ హుస్సేన్, మౌలానా జుబేర్,షేక్ జీలాని,సయ్యద్ జబీల్, సయ్యద్ సర్దార్, షేక్ మహమ్మద్ ఖాసీం,మహమ్మద్ రఫీ, షేక్ మునాఫ్,షేక్ సత్తార్, సయ్యద్ సిద్ధిక్, ముస్లిమ్ సోదరులు పాల్గొన్నారు.

# యంత్రాంగం క్షేత్రస్థాయి పరిశీలనతోనే సమస్యల పరిష్కారం : ప్రత్తిపాటి

మున్సిపాలిటీ పరిధిలోని చిన్నచిన్న సమస్యల్ని సిబ్బంది వెంటనే పరిష్కరించాలి

అభివృద్ధి పనులకు భూములిచ్చిన రైతులకు తప్పకుండా న్యాయం జరుగుతుంది.

ఎన్టీఆర్ వైద్యసేవ చికిత్సలపై అదనపు వసూళ్ల అంశాన్ని వైద్యశాఖాధికారుల దృష్టికి తీసుకెళతాను

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజా దర్బార్) నిర్వహించిన మాజీమంత్రి




**చిలకలూరిపేట మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** మౌలిక వసతుల కల్పనపై పట్టణప్రజల నుంచి ఫిర్యాదుల పరిష్కారానికే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయి పరిశీలనతో అన్నిరకాల సమస్యలను పరిష్కరించవ్చని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ఆదివారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజా దర్బార్) నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు అందించిన పలు వినతులు పరిశీలించిన ఆయన, తాగునీరు, రోడ్ల నిర్మాణం, పారిశుధ్య నిర్వహణ, వీధిలైట్ల వంటి చిన్నచిన్న సమస్యలు తన దృష్టికి రాకముందే వాటి పరిష్కారారంపై దృష్టి పెట్టాలని యంత్రాంగానికి సూచించారు.

**అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరవుతాయి**

నిధులకొరతకు సంబంధించిన, ఇతర ప్రధాన సమస్యలు తనదాకా వచ్చాయంటే అర్థం ఉందని, ప్రజలు తనదాకా తీసుకొచ్చే చిన్నచిన్న సమస్యల్ని కూడా మున్సిపల్ సిబ్బంది పట్టించుకోకపోతే ఎలాగని ప్రత్తిపాటి అసహనం వ్యక్తంచేశారు. పారిశుధ్య నిర్వహణలో ఎక్కడా చిన్నలోపం కూడా ఉండకూదని, అలాచేస్తేనే చిలకలూరిపేట మున్సిపాలిటీకి మంచిపేరు ప్రఖ్యాతులు వస్తాయన్నారు. అప్పుడే ప్రభుత్వం నుంచి తగిన గుర్తింపు లభించి, సకాలంలో అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరవుతాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద చికిత్స పొందుతున్న పేషంట్ల నుంచి కొన్ని కార్పొరేట్ ఆసుపత్రులు వివిధ సాకులతో అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నాయని నవతరం పార్టీ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం ఎమ్మెల్యే ప్రత్తిపాటికి ఫిర్యాదుచేశారు. పేదలకు ఉచితంగా అందించాల్సిన వైద్యసేవల్లోని ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆయన ఎమ్మెల్యేను కోరారు. సుబ్రహ్మణ్యం విజ్ఞప్తిపై స్పందించిన ప్రత్తిపాటి సమస్యను వైద్యారోగ్య శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఏ ఆసుపత్రులు రోగుల వద్ద అదనంగా డబ్బులు తీసుకుంటున్నాయనే సమాచారాన్నితగిన ఆధారాలతో సహా అందించాలని ప్రత్తిపాటి.. సుబ్రహ్మణ్యానికి సూచించారు.

**సహకరించిన రైతులకు తప్పకుండా న్యాయం జరుగుతుంది.**

ఎన్ హెచ్ 167ఏ విస్తరణకోసం భూములు, ఇళ్లు, స్థలాలిచ్చిన రైతుల్లో కొందరికి పరిహారం అందిందని, మిగిలినవారికి కూడా త్వరలోనే అందుతుందని ప్రత్తిపాటి తెలిపారు. తమకు పరిహారం అందడంపై సంతోషం వ్యక్తం చేస్తూ, స్థానిక బొప్పూడి గ్రామ రైతులు ఆదివారం ఎమ్మెల్యే ప్రత్తిపాటికి కృతజ్ఞతలు తెలిపి, ఆయన్ని సన్మానించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధికి మేలుచేసే ప్రాజెక్టులు, రహదారులు, పరిశ్రమలు, ఇతరత్రా నిర్మాణాలకు భూములిచ్చే రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తప్పకుండా న్యాయం చేస్తాయన్నారు. గత పాలకుల ఆర్థిక విధ్వంసం వల్ల ప్రజలకు అందాల్సిన సాయం విషయంలో కొంత జాప్యం జరుగుతోందనే వాస్తవాన్ని అందరూ గ్రహించాలన్నారు

# మరణానంతరం ఐదుగురికి ప్రాణభిక్ష పెట్టిన చిరంజీవి చైతన్య : ప్రత్తిపాటి

కుమారుడి అవయవాలు దానం చేయాలన్న చైతన్య తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాను

తమకొడుకును కోల్పోయిన బాధకంటే ఇతరుల ప్రాణాలు కాపాడమన్న ఆత్మసంతృప్తి చైతన్య తల్లిదండ్రుల్లో కనిపించింది

మానవత్వానికి ప్రతిరూపాలుగా నిలిచిన చైతన్య కుటుంబ సభ్యుల దయాహృదయానికి ప్రత్యేక కృతజ్ఞతలు : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** మరణానంతరం ఐదుగురి ప్రాణాలు కాపాడుతున్న నల్లపనేని చైతన్య (26) చిరస్థాయిగా గుర్తుండిపోతాడని, అతని అవయవాలు మరో ఐదుగురికి ప్రాణభిక్ష పెట్టడం నిజంగా ఆ చిరంజీవికి దేవుడిచ్చిన గొప్ప వరమనే చెప్పాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని 7వ వార్డుకు చెందిన నల్లపనేని వెంకటశివ, ఆదిలక్ష్మిల కుమారుడు నల్లపనేని చైతన్య గతనెల 27 న రోడ్డుప్రమాదానికి గురై బ్రెయిన్ డెడ్ అయ్యి, గుంటూరులోని ఆస్టర్ రమేశ్ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ ఆదివారం మరణించాడు. మరణవార్త తెలిసిన వెంటనే మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి హుటాహుటిన గుంటూరు వెళ్లి, చైతన్య మృతదేహాన్ని పరిశీలించి, నివాళులు అర్పించారు. అనంతరం తల్లిదండ్రులు, కుటుంబసభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా తమ కుమారుడి అవయవాలు దానం చేయాలన్న తల్లిదండ్రులు, తాతయ్య, ఇతర కుటుంబసభ్యుల నిర్ణయాన్ని ప్రత్తిపాటి మనస్ఫూర్తిగా స్వాగతించి, వారిని అభినందించారు.

**ఐదుగురి జీవితాల్లో వెలుగులు నింపిన అమరుడు చైతన్య**

చనిపోయిన తర్వాత కూడా మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపి, వారి ప్రాణాలు కాపడే అరుదైన అవకాశాన్ని ఆ భగవంతుడు కోట్లలో ఒక్కరికే అందిస్తాడని, అలాంటి సదవకాశం పొందిన ఐదుగురికి ప్రాణభిక్ష పెట్టిన చైతన్య నిజంగా అమరుడేనని ప్రత్తిపాటి పేర్కొన్నారు. తమ కుమారుడిని కోల్పోయామన్న పుట్టెడు దుఖాన్ని అధిగమించి, ఇతరులకు ప్రాణదానం చేయాలన్న చైతన్య తల్లిదండ్రులు, ఇతర కుటుంబసభ్యులు త్యాగనిరతి, దయాహృదయాన్ని ఎంత పొగిడినా తక్కువే అవుతుందన్నారు. ఇతరుల ప్రాణాలు కాపాడామన్న ఆత్మసంతృప్తి చైతన్య తల్లిదండ్రుల్లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. మానవత్వానికి ప్రతిరూపాలుగా నిలిచిన చైతన్య కుటుంబసభ్యులందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు.

# కృష్ణవేణి హై స్కూల్‌లో ఘనంగా పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు

కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలు సాధించాలి






**యర్రగొండపాలెం ఆర్సి ఇంచార్జి మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని కృష్ణవేణి హై స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు వేడుకలు కార్యక్రమం నిర్వహించారు. ఈవేడుకకుఎంఈఓపి. అంజనేయులు,ఎంఈఓ మల్లు నాయక్, అకడమిక్ డైరెక్టర్ డా. కృష్ణ, డైరెక్టర్ రామకృష్ణ, డైరెక్టర్ శ్రీధర్ గుప్తా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమం ఇంచార్జి అబ్దుల్ రెహమాన్ స్వాగత ప్రసంగంతో ప్రారంభమై పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలు సాధించాలని, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా 2024--25 విద్యా సంవత్సరంలో యర్రగొండపాలెం పట్టణ స్థాయిలో పదో తరగతి పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించిన పూర్వ విద్యార్థిని కొప్పరపు వర్షను ఆమె తల్లిదండ్రులతో కలిసి రూ.10,000 నగదు బహుమతిని,అందజేసి శాలువాతోఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆశీర్వాదాలు అందించారు. విద్యార్థులు నృత్యాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. కొరియోగ్రాఫర్ రమణా సింగ్ అందించిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సీనియర్ విద్యార్థులు తమ పాఠశాల జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు స్మారక చిహ్నాలు, శాలువాలు అందజేశారు. ముఖ్య అతిథులను పాఠశాల తరపున సన్మానించారు. చివరగా కృతజ్ఞతా ప్రసంగంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. కృష్ణ, ఇంచార్జి అబ్దుల్ రెహమాన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బాలు, అకౌంటెంట్ రమాదేవి, ఫ్లోర్ ఇన్‌ఛార్జ్ అరుణ, కృష్ణకుమారి, మహాలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతుంది

పేదల ముఖంలో చిరునవ్వు చూడడమే ప్రజా ఉత్వ లక్ష్యం....

ఇచ్చిన మాట నెరవేర్చేదే కాంగ్రెస్ ప్రభుత్వం....



**రాజపేట మార్చి 1. (అఖండభూమి న్యూస్):** రాష్ట్రంలోని ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు లేని పేదల సొంతింటి కల నెరవేరడం గొప్ప విషయం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వెంగళదాసు సంధ్య సిద్ధులు దంపతులకు ఇందిరమ్మ పథకం కింద ఇల్లు ప్రభుత్వం కేటాయించి, 5 లక్షల ఆర్థిక సహాయం అందజేయడంతో వారి సొంత ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని ఆదివారం నాడు గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడుతూ పేదల ముఖంలో చిరునవ్వు చూడడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రాష్ట్రంలోనే అధిక ఇందిరమ్మ ఇళ్ళను తీసుకువచ్చి, పేదలకు సొంతింటి కల నెరవేర్చుతూ, ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్, మాజీ సర్పంచ్ గాడిపెల్లి శ్రావణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు బుడిగే రేణుక పెంటయ్య, ఉప సర్పంచ్ కలకుంట్ల కళ్యాణి రాజు, వార్డు సభ్యులు కటకం ప్రశాంత్, బల్ల హరీష్, నాయకులు కటకం వెంకటేష్, వెంగళదాస్ వెంకటేష్, బింగి గణేష్, సత్యనారాయణ, వెంగల్ దాస్ యాదగిరి, చల్లూరి చిన్న పోశయ్య, గోలి కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గృహ నిర్మాణదారులు సంధ్య సిద్ధులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## తెలంగాణ లేబర్ యూనియన్ (టి ఎల్ యు ). ఏడోవ ఆవిర్భావ దినోత్సవ సదస్సు కు హాజరైన కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజేయ్





**ఆదిలాబాద్ మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** జిల్లా లో ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొన్న తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ ముఖ్యతిగా హాజరైన అయిన మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మిక చట్టాలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వలస కార్మికుల శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక కార్మికులకు ఉపాధి కరువైందని రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను గాలికి వదిలేసి బడా వ్యాపారులకు వందసు పలకడం కరెక్ట్ కాదని. వెంటనే రాష్ట్రంలో కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 24 కార్మిక చట్టాలను నాలుగు చట్టాలుగా లేబర్ కోడ్స్ పేరుతో కార్మికులను దగా చేస్తుందని వెంటనే లేబర్ కోడ్స్ పేరుతో వస్తున్న నాలుగు కార్మిక లేబర్ కోడ్స్ రద్దుచేసి ఎదవిధిగా కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేయాలి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారుకూరి శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మొగురం మిరియా. కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కాశిపాక అజయ్. మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కారుకురి శ్రీనివాస్. జిల్లా సుతారి సంఘం ఉపాధ్యక్షుడు కొమురయ్య ముదిరాజ్. మంచిర్యాల జిల్లా మహిళా కార్మికురాలు సిహెచ్ లలిత. పెద్దపల్లి జిల్లా కార్మిక నాయకురాలు బొంకూరి కల్పన. అశోక్. లక్ష్మణ్. నారాయణ. కుమారస్వామి. వినోద్ కుమార్ పెద్దెల్లి చంద్రకాంత్ యాదవ్ . 200 కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## ఇచ్చిన మాట నిలపుకున్న 5వ వార్డ్ కౌన్సిలర్ గోగర్ల స్వప్న సత్యనారాయణ




**బెల్లంపల్లి మార్చి 01(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో 5వ వార్డ్ లో ఆదివారం వార్డ్ కౌన్సిలర్ గోగర్ల స్వప్న సత్యనారాయణ ఆధ్వర్యంలో నంబర్ 2 ఇంక్లైన్ బస్తీలోని 100 సంవత్సరాల చరిత్ర కలిగిన రామలయానికి స్లాప్ వేయడానికి కొబ్బరికాయ కొట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నంబర్ 2 ఇంక్లైన్ బస్తీలో ఉన్న రామాలయశీ ఏఎంసీ ఏరియాలోని కోదండ రామాలయం కంటే ఉన్న రామాలయమని,మా తాతలు తండ్రులు ఇంక్లైన్ బస్తీలో ఉన్న రామాలయంలో పూజలు,భజనా కార్యక్రమం లాంటి కార్యక్రమాలు చేసేవారని వారన్నారు.మున్సిపల్ ఎన్నకల ముందు 5వ వార్డ్ ప్రజలు నన్ను కౌన్సిలర్ గా గెలిపిస్తే ఈ రామలయాన్ని పునరనిర్మాణం చేస్తానని మాట ఇవ్వడం జరిగిందన్నారు.ఇచ్చిన మాట ప్రకారంగా నా సొంత ఖర్చుతో మొట్ట మొదటి కార్యక్రమం శ్రీ రామునీ ఆలయ నిర్మానంతోనే మొదలు పెడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు,బస్థి యూత్ తదితరులు పాల్గొన్నారు...

## దివ్య జ్యోతి మెడికల్ యజమాని కుటుంబాన్ని పరామర్శించిన.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్



**కాగజ్ నగర్ మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** కొమురంభీమ్, ఆసిఫాబాద్ జిల్లా, కాగజ్ నగర్ చింతగూడ గ్రామానికి చెందిన దివ్య జ్యోతి మెడికల్ యజమాని వగాడే విశ్వనాథ్ ఈ రోజు అనారోగ్యం తో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ వారి మృతికి గల కారణాలను తెలుసుకొని ధైర్యంగా ఉండాలని వారి కుటుంబ సభ్యులకు సూచించారు వారి వెంట మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెండుగురే శ్యామ్ రావు, మహర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాడి దీపక్ మరియు పలువురు కాంగ్రెస్ నాయకులు నాయకులు ఉన్నారు

# జాన్ వెస్లీని కలిసిన అనిల్



**ఆలేరు మార్చి 1.(అఖండభూమి న్యూస్):** సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ని ఆదివారం నాడు ఐఎన్టియుసి జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు ఆలేటి అనిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు కార్మిక సంఘాలు చేసే రాజీలేని పోరాటానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జాన్ వెస్లీ కార్మిక, కర్షక హక్కుల కోసం జరిగే ప్రతి పోరాటంలో సిపిఎం పార్టీ ముందంజలో ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

అఖండ భూమి

సోమవారం 02-03-2026

# కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

" జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్"

**ఆసిఫాబాద్ మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** కొమురంభీమ్, ఆసిఫాబాద్ జిల్లా. లో ముందస్తు అనుమతి లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు నిషేధం. ఫిబ్రవరి 28 వ తేదీ నుంచి మార్చి 31 వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ నిబంధనలు వర్తిస్తాయి, ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు: జిల్లా ఎస్పీ కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల దృష్ట్యా, ప్రశాంత వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి ఫిబ్రవరి 28 వ తేదీ నుండి మార్చి 31 వ తేది వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ గారు ఈ రోజు ఒక ప్రకటన లో తెలిపారు. 30 పోలీస్ యాక్ట్-1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి/ఎఎస్పీ లేదా ఆపై పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, బహిరంగ సభలు, తదితర ప్రజలు గుమికూడి ఉండేవిధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసి కోలిపే ఎటువంటి ఆయుధాలు కల్గిఉండరాదని తెలిపారు. ప్రజా జనజీవనానికి ఇబ్బంది, చిరాకు కల్గించేందుకు




దారితీసే ఇబ్బందికర ప్రజా సమావేశాలు, జన సమూహం అలాంటివి పూర్తిగా నిషేధం అన్నారు. చట్టపరమైన జారీచేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం శిక్షార్హులు అవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా అందరూ పాటించాలన్నారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని సూచించారు. 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎటువంటి అనుమతులు లేని ర్యాలీలు నిర్వహించిన వారిపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మహిళా సమస్యలపై దశల వారిగా ఉద్యమాలు





**బెల్లంపల్లి మార్చి 01(అఖండ భూమి న్యూస్):** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఏ ఐ డీ డబ్ల్యూ ఏ) మాలగురజాల కమిటీ ఆధ్వర్యంలో మాలగురుజాలలో మహిళల సమస్యలు పరిష్కారాలు అనే అంశంపై ఆదివారం సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకి ముఖ్య అతిథులుగా ఆశలత ఏ ఐ డీ డబ్ల్యూ ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు విచ్చేసి ఆమె మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో మహిళల భద్రత,సంక్షేమం గాలికి వదిలేసిన ప్రస్తుత ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నాము. అభయహస్తం పేరుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, నేడు మహిళలను నడిరోడ్డుపై నిలబెట్టిందని స్పష్టమవుతోందన్నారు.గత కొద్ది నెలలుగా రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు మహిళా లోకాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాయన్నారు.?అమలుకాని ఆర్థిక హామీలు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన నెలకు రూ.2,500 ఆర్థిక సాయం,రూ.4,000 పెన్షన్ (ఒంటరి మహిళలు,వితంతువులకు)నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు.కేవలం మాటలకే పరిమితమైన ఈ పథకాలు మహిళల ఆశలపై నీళ్లు చల్లాయన్నారు. రాష్ట్రంలో గృహ హింస,వరకట్న వేధింపులు పెరగడమే కాకుండా,సోషల్ మీడియా వేదికగా మహిళా అధికారులపై సామాన్యులపై జరుగుతున్న వ్యక్తిత్వ హననం ఆందోళన కలిగిస్తోంది.వీటిని అరికట్టడంలో పోలీసు వ్యవస్థ విఫలమవుతోంది.?ధరల పెరుగుదల భారం వంట గ్యాస్,నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతుండటంతో సామాన్య గృహిణి బతుకు భారంగా మారింది.ఇచ్చిన మాట ప్రకారం గ్యాస్ సిలిండర్ సబ్సిడీని పూర్తిస్థాయిలో అందరికీ వర్తింపజేయడంలో ప్రభుత్వం విఫలమైంది.గార్మెంట్ ఫ్యాక్టరీలు, అంగన్‌వాడీలు,మిడ్-డే మీల్ వర్కర్లకు కనీస వేతనాలు పెంచకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోంది.తమ హక్కుల కోసం మహిళలు రోడ్డెక్కి నిరసనలు చేస్తున్నా పాలకుల్లో చలనం లేదు.కావున మహిళలు పోరాటంలోకి వచ్చి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు కమల కుమారి,ఉమారాణి సరిత,మమత,అరుణ తదితరులు పాల్గొన్నారు...

# మహబూబ్ నగర్‌లో జర్నలిస్టులకు అండగా ఎమ్మెల్యే ప్రకటన

ప్రతి నెలా లక్ష రూపాయలతో సంక్షేమ నిధి చనిపోయిన జర్నలిస్టు కుటుంబాలకు తోడ్పాటు

**మహబూబ్ నగర్, మార్చ్ 01 (అఖండ భూమి న్యూస్ ):** ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా నిలవాలంటే జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టుల భద్రత, సంక్షేమం ప్రభుత్వ ప్రాధాన్యతగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమాల్ మమత, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

**"జర్నలిస్టులే ప్రజల స్వరం"**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే వారే జర్నలిస్టులని, వారి సేవలు సమాజానికి అమూల్యమని కొనియాడారు. గ్రామీణ, పట్టణ స్థాయిల్లో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యతను వారు సమర్థంగా నిర్వర్తిస్తున్నారని ప్రశంసించారు. మీడియా స్వేచ్ఛ మరియు జర్నలిస్టుల భద్రత ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలుగా నిలుస్తాయని అన్నారు. జర్నలిస్టుల ఇళ్లు, ఆరోగ్య బీమా, గుర్తింపు కార్డులు, పింఛన్ వంటి సంక్షేమ అంశాలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంటూ, ఇవి న్యాయమైన డిమాండ్లేనని తెలిపారు. ఈ సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి,




త్వరితగతిన పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**జర్నలిస్టుల సంక్షేమ నిధి -- నెలకు లక్ష రూపాయలు**

సీనియర్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా "జర్నలిస్టుల సంక్షేమ నిధి" ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ నిధి విపత్కర పరిస్థితుల్లో, ముఖ్యంగా చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు సహాయం అందించేందుకు ఉపయోగపడాలని అన్నారు. ఈ నెల నుంచే ప్రతి నెలా లక్ష రూపాయలను ఈ నిధికి అందిస్తానని ప్రకటించారు. ప్రజా ప్రభుత్వం ప్రతి వర్గానికీ సమన్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. గత పాలనలో జరిగిన ఆర్థిక అవ్యవస్థల కారణంగా రాష్ట్ర ఖజానా ఒత్తిడిలో ఉన్నప్పటికీ, ప్రజా సంక్షేమంపై రాజీ పడబోమని స్పష్టం చేశారు.

**ఐక్యంగా ముందుకు సాగాలి**

జర్నలిస్టులు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం కృషి చేయాలని, ప్రభుత్వం వారి పక్షాన నిలుస్తుందని ఎమ్మెల్యే




పేర్కొన్నారు. మీడియా--ప్రభుత్వాల మధ్య సత్సంబంధాలు కొనసాగితే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు.

**సీనియర్ జర్నలిస్టులకు ఘన సన్మానం**

కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా మేయర్, డిప్యూటీ మేయర్, పలువురు సీనియర్ జర్నలిస్టులకు శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సత్కారం నిర్వహించారు. నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నాయని, వాటి పరిష్కారం కోసం అసెంబ్లీలో చర్చించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యంగా జర్నలిస్టులకు గృహ వసతి సౌకర్యం కల్పించి, ఇప్పటికే కేటాయించిన ఇండ్లకు తాళంచెవులు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు, ప్రెస్ క్లబ్ సభ్యులు, కార్పొరేటర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

ఐద్వా నాయకురాలు నాగమణి డిమాండ్....

**భువనగిరి మార్చి 1. (అఖండభూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే మహిళలకు సంబంధించిన సమస్యలన్నిటిని పరిష్కరించి, వారి సంక్షేమానికి పెద్ద ఎత్తున కృషి చేస్తామని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి ఆరోపించారు. ఆదివారం నాడు హరిద్వారాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఒక్కరోజు సభ్యత్వ కార్యక్రమాన్ని ఆమె నాయకులతో కలిసి యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఇంటింటికి వెళ్లి, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ కానుక పేరుతో కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం ఇస్తామని,



మహాలక్ష్మి పథకం కింద నెలనెలకు మహిళలకు 2500 ఆర్థిక సహాయం అందజేస్తామని, విద్యార్థులకు ద్విచక్ర వాహనాలు, బీడీ కార్మికులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు పెన్షన్ పెంపు వంటి హామీలు అమలు చేయకుండా మొండి చేయి చూపడం సమంజసం కాదని అన్నారు. డ్వాక్రా గ్రూపులకు వడ్డీ లేని రుణాలు ఇస్తానని ప్రకటించి నేటి వరకు ఇవ్వలేదని ఆరోపించారు. గ్యాస్ సబ్సిడీ సైతం అందడం లేదని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయలేదని, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం మినహా ఏది అమలు కాలేదని చెప్పారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన నాటినుండి మహిళల మీద దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయని విమర్శించారు. నాటి మనువాద సిద్ధాంతాన్ని మళ్లీ తీసుకొచ్చి మహిళలను వంటింటికే పరిమితం చేయాలనే ఆలోచనలను బిజెపి ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, పథకాల అమలు కోసం మహిళలు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి కొండ హైమావతి, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షురాలు కుకుట్ల చొక్కా కుమారి, గ్రామ నాయకులు కొండ శోభారాణి, రాంపల్లి కృష్ణవేణి, కలమ్మ, ఎడ్ల జ్యోతి, పుష్ప, సునీత, ఆకారం తులసమ్మ, బొజ్జ హేమలత, మెరుగు సుశీల, మహేశ్వరి, గౌటీ మంజుల, ఇతరులు పాల్గొన్నారు....

# గుంతలను పూడ్చి వేయించిన కౌన్సిలర్



**భువనగిరి మార్చి 1.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోగల 22వ వార్డులో (నల్గొండ చౌరస్తా న్యూ రాంనగర్ ఏరియాలలో) ప్రమాదకరంగా మారిన రహదారి గుంతలను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఆదివారం నాడు స్థానిక కౌన్సిలర్ జలిగం విగ్నేష్ రోడ్లు భవనాల శాఖ అధికారులతో మాట్లాడి, పూడ్చి వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరం పైగా ప్రమాదకరంగా మారి ప్రజలకు ఇబ్బందిగా మారిన జాతీయ రహదారి గుంతల వలన ఎంతో మంది ప్రమాదాలకు గురయ్యారని గుర్తు చేశారు. వార్డు ప్రజల సూచన మేరకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళగా ఆయన ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించడంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. నరకంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మీద వార్డు కౌన్సిలర్ తహెరా మజార్ పాషా, నాయకులు బట్టు మహేందర్, వరుణ్, సాదిక్, సాయి, రత్నాకర్, శివతేజ, రోడ్లు భవనాల శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు....

# రైతు వ్యతిరేక నల్ల చట్టాలను ఉపసంహరించుకోవాలి

ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బాల మల్లేష్ డిమాండ్....



**ఆలేరు మార్చి 1. (అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి వస్పరి బాల మల్లేష్ డిమాండ్ చేశారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ ఎన్డిఆర్ కార్యాలయంలో జరిగిన రైతు కూలీ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జే స్వామి అధ్యక్షతన జరగగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగాన్ని నష్టపరిచేలా మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువచ్చిందని ఆరోపించారు. రైతాంగానికి వ్యతిరేకంగా తీసుకువచ్చిన నల్ల చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఏఐకేఎస్ ఆధ్వర్యంలో రైతాంగ ఉద్యమాన్ని తీవ్రతను చేస్తామని హెచ్చరించారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తన అధ్యక్షుడుగా కే రాజయ్య, ఉపాధ్యక్షులుగా ఎస్.కె జానీ మియా, కార్యదర్శిగా జే స్వామి, సహాయ కార్యదర్శిగా ఎం గణేష్, కోశాధికారిగా బి మల్లేష్, కార్యవర్గ సభ్యులుగా పి సాయిలు, వి ఉప్పలయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ప్రకటించారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు పి అంజయ్య, పి ఓ డబ్ల్యు రాష్ట్ర కన్వీనర్ పంగ వరలక్ష్మి, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు పి రవి, సిపిఐ ఎంఎల్ ఎన్డిఆర్ ఆలేరు సబ్ డివిజన్ కార్యదర్శి ఏ రాములు, డబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి సరిత, బి వెంకటేష్, కే రామ నరసయ్య, పి నాగరాజు, పి సునీల్, జి రమేష్, లక్ష్మయ్య, యాదగిరి, అనిత, తదితరులు పాల్గొన్నారు. ముందుగా అమరవీరులకు నివాళులు అర్పించారు....

# మాదిగ అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళి

– మాదిగ అమరవీరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ అమలు...

– ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు మేకల లత



**భద్రాచలం, మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి జిల్లా భద్రాచలం మండలంలోని ఆదర్శనగర్ కాలనీ నందు ఎస్సి రిజర్వేషన్లు వర్గీకరణ కోసం జరిగిన పోరాటంలో తమ విలువైన ప్రాణాలను అర్పించిన మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం నిర్వహించటం జరిగింది.అమరవీరులకు ముందుగా కొవ్వొత్తులతో నివాళులర్పించడం జరిగింది. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మహాజన మహిళ సమైఖ్య ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు మేకల లత మాట్లాడుతూ. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన పోరాటంలో మాదిగలు 30 సంవత్సరాల తర్వాత వర్గీకరణ సాధించుకున్నారని,ఈ సాధనలో మాదిగ అమరవీరుల పాత్ర చాలా కీలకమైనదని వారు పేర్కొన్నారు. అమరవీరుల ఆశయ సాధన కోసం ముందుకు సాగుతామని తెలిపారు.అనంతరం ఎంఎంఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులంతా అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు అలవాల రాజా పెరియార్,కొమ్మగిరి వెంకటేశ్వర్లు,కోట ప్రభాకర్, కొప్పుల తిరుపతి,ఉంగుటూరు వీర రాఘవులు,ఈటె అశోక్,నగేష్,గిరిగుంట్ల రామకృష్ణ, మెడ్జర్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ వ్యవసాయ పరికరాల పంపిణీ...!





**ప్రతినిధి కురుపాటి గణేష్ (అఖండ భూమి)మార్చ్ 01 మునుగోడు న్యూస్:** మునుగోడు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ గార్ల తో కలిసి సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రైతులకు సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాలను అందజేశారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు... నల్గొండ జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గం లోని మునుగోడు చండూరు నాంపల్లి మర్రిగూడ గట్టుప్పల్ మండలాలకు చెందిన 98 మంది రైతులకు ఈ సబ్సిడీ వ్యవసాయ పరికరాలు మంజూరయ్యాయి... మంజూరైన వాటిలో బ్యాటరీ స్ప్రేయర్లు, తైవాన్ స్ప్రేయర్లు, రోటవేటర్లు, కల్టివేటర్లు, ఎంబి ప్లవ్, కేజీ వీల్స్, పవర్ గ్రేడర్లు, బ్రష్ కట్టర్లు మొదలగు సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు ఉన్నాయి...మంజూరైనా పనిముట్లను రైతులకు స్వయంగా అందించారు గౌరవ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి,ఈ పంపిణీ కార్యక్రమం లో నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, చండూరు ఆర్డీవో శ్రీదేవి,వ్యవసాయ శాఖ ఏడి వేణుగోపాల్, వివిధ మండలాలకు చెందిన ఏవోలు , వివిధ క్లస్టర్ లకు చెందిన ఏఈవో లు పాల్గొన్నారు..

# 3న యాదగిరిగుట్ట ఆలయం మూసివేత

**యాదగిరిగుట్ట మార్చి 1.(అఖండభూమి న్యూస్):** మార్చి 3న మంగళవారం మధ్యాహ్నం 3 గంటల 20 నిమిషాల నుండి సంపూర్ణ చంద్రగ్రహణం ప్రారంభమై 6 గంటల 47 నిమిషాల వరకు గ్రస్తోదయ చంద్రగ్రహణం కారణంగా రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలను, ఉప ఆలయాలను, అనుబంధ ఆలయాలను మూసి వేయనున్నట్లు ఆలయ ఈవో తెలిపారు....



# ప్రజల ముంగిటకే కౌన్సిలర్ 7వ వార్డు అభివృద్ధికి : కోడి సుష్మ వెంకన్న సంకల్పం...!





**చండూరు మండలం మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** మున్సిపాలిటీలోని వార్డుల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చండూరు 7వ వార్డు కౌన్సిలర్ కోడి సుష్మ వెంకన్న దూసుకుపోతున్నారు. వార్డులో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ఆమె ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఆదివారం వార్డులోని ప్రతి వీధిలో పర్యటించి, పారిశుధ్య పనులను స్వయంగా పర్యవేక్షించారు..ప్రధాన సమస్యలపై దృష్టి : ఈ పర్యటనలో భాగంగా డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన సిల్ట్ (మురికి)ను తొలగించేలా మున్సిపల్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. వర్షాకాలం దృష్ట్యా నీరు నిల్వ ఉండకుండా చూడాలని, తద్వారా దోమల వ్యాప్తిని అరికట్టాలని అధికారులకు సూచించారు. అలాగే, ఇంటింటికీ అందుతున్న తాగునీటి సరఫరాలో ఏవైనా లీకేజీలు ఉన్నాయా అని ఆరా తీశారు..పారిశుధ్యానికి ప్రాధాన్యం: "స్వచ్ఛ చండూరు"లో భాగంగా వార్డును చెత్త రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతిరోజూ చెత్త సేకరణ వాహనాలు సక్రమంగా వచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు,ఈ సందర్భంగా కౌన్సిలర్ కోడి సుష్మ వెంకన్న మాట్లాడుతూ.. "మున్సిపల్ నిధులతో పాటు, ఉన్నతాధికారుల సహకారంతో 7వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతాను. ప్రజలు తమ సమస్యలను ఎప్పుడైనా నేరుగా నా దృష్టికి తీసుకురావచ్చు" అని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డు ముఖ్య నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మదర్ డైయిరీ అభివృద్ధికి కృషి చేయనున్న నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డు

ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య .....







**ఆలేరు మార్చి 1.(అఖండభూమి న్యూస్):** మదర్ డైయిరీ అభివృద్ధికి నేషనల్ డైయిరీ డెవలప్మెంట్ బోర్డు కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు.ఆదివారం నాడు గుజరాత్ లో నేషనల్ డైయిరీ బోర్డు ఛైర్మన్ డాక్టర్ మినేశ్ తో తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, విజయ డైరీ ఛైర్మన్ గుత్త అమిత్ రెడ్డి, మదర్ డైయిరీ ఛైర్మన్ మధుసూదన్ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ మదర్ డైయిరీ సంస్థ బలోపేతం ద్వారా పాల ఉత్పత్తిదారులకు మెరుగైన ధరలు, వినియోగదారులకు నాణ్యమైన పాలు మరియు పాల ఉత్పత్తులు అందుబాటులోకి రావడం జరుగుతుందని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. డైయిరీ రంగం అభివృద్ధి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలాన్నిస్తుందని అన్నారు, రైతుల ఆదాయాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నేషనల్ డైయిరీ డెవలప్మెంట్ బోర్డు సహకారంతో మదర్ డైయిరీ విస్తరణ, సాంకేతిక ఆధునీకరణ, బలోపేతం వంటి చర్యలు వేగవంతం అవుతున్నాయని తెలిపారు. రైతులకు శిక్షణ, పశుసంవర్ధక సేవలు, మార్కెటింగ్ సదుపాయాలు అందించడం ద్వారా పాల ఉత్పత్తి రంగంలో స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. మదర్ డైయిరీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు, రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య (APWJS) రాష్ట్ర మహాసభలు

**నంద్యాల జిల్లా బ్యూరో ఇంచార్జి మధు అఖండ భూమి (01 మార్చి)న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య (ఏపీడబ్ల్యూజేఎస్) రాష్ట్ర మహాసభ లు గుంటూరు లోని పెన్షనర్స్ హాల్ నందు ఆదివారం ఉదయం 10 గంటలకు ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడేందుకు మరియు ఏపీడబ్ల్యూజేఎస్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు జరుగుతున్న ఈ మహాసభకు జర్నలిస్ట్ సోదరులందరూ ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రసంగించిన ప్రముఖులు:

డాక్టర్ చల్లగుండ్ల రామకృష్ణ చౌదరి (జాతీయ అధ్యక్షులు)
బి. అప్పలనాయుడు (రాష్ట్ర అధ్యక్షులు)
గులూరు గజేంద్ర రెడ్డి (జాతీయ ప్రధాన కార్యదర్శి)
కాటా రామారావు (రాష్ట్ర గౌరవ అధ్యక్షులు)

గౌరవ సలహా దారులు పునుగుళ్ళ రవిశంకర్,జాతీయ ఉపాధ్యక్షులు గొరంట్ల. సురేష్, గొరంట్ల. సత్యనారాయణ,రాష్ట్ర ఇంచార్జి నాగేండ్ల మల్లికార్జునరావు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్. చీ. వెంకట రమణ రెడ్డి, రాష్ట్ర మీడియా ఇంచార్జి కర్నాటి కోటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రెడ్డి. నాగేశ్వరరావు, గుడి. ప్రసాద్ రెడ్డి, లక్ష్మీఖంత్, ఇమామ్, చంద్రమహేష్ మరియు ఇతర నేతలు పాల్గొన్నారు

డాక్టర్ చల్లగుండ్ల రామకృష్ణ చౌదరి (జాతీయ అధ్యక్షులు) మాట్లాడుతూ



ప్రతి జర్నలిస్టుకు నివాస స్థలం మరియు పక్కా ఇల్లు ఇవ్వాలి

వివక్ష లేకుండా చిన్న పత్రికలు, లోకల్ ఛానల్స్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ ఇవ్వాలి

దాడుల నుండి రక్షణ కోసం కఠినమైన చట్టం మరియు నాన్-బెయిలబుల్ కేసులు తీసుకురావాలి

పిల్లలకు పీజీ వరకు ఉచిత విద్య మరియు కుటుంబానికి ఉచిత కార్పొరేట్ వైద్యం అందించాలి

50 ఏళ్లు నిండిన ప్రతి విలేకరి వారికి రూ. 15,000/- పింఛను మరియు, ప్రతి వర్కింగ్ జర్నలిస్ట్ కు రూ. 10,000/- గౌరవ వేతనం ఇవ్వాలి.

మండల/నియోజకవర్గ జర్నలిస్టులకు కూడా రైల్వే పాస్



సౌకర్యం కల్పించలని ప్రసంగించారు.

నంద్యాల జిల్లా కు ఉపాధ్యక్షుని గా ఎస్ మధు కుమార్ ను నియమిస్తూ గణాంగ సన్మానించారు. ఏ పి డబ్ల్యూ జె ఎస్ నంద్యాల జిల్లా ఉప అధ్యక్షునిగా మధు కుమార్, జాయింట్ సెక్రెటరీ గా సుద్దుల కృష్ణయ్య, ఈ సీ మెంబర్ గా సుజాతను నియమించారు.నంద్యాల జిల్లా తరుపున ఏ పి డబ్ల్యూ జె ఎస్ ఉపాధ్యక్షులు ఎస్.మధు కుమార్ అధ్యక్షత వహించారు. నంద్యాల జిల్లా తరుపున డాక్టర్ చల్లగుండ్ల రామకృష్ణ చౌదరి (జాతీయ అధ్యక్షులు) గారిని ఘనంగా సన్మానించారు . మధు కుమార్ మాట్లాడుతూ మనమందరము ఐక్యమత్యం గా ఉంటేనే ఏదైన సాధించగలమని . ఇళ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కలసికట్టుగా ఉండి సాధించుకోవాలని . నంద్యాల జిల్లా ఉప అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించిన డాక్టర్ చల్లగండ్ల రామకృష్ణ చౌదరి గారికి ధన్యవాదాలు తెలియ చేశారు.

# రాష్ట్ర అభివృద్ధిలో రాయలసీమకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలి.శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్



**యర్రగొండపాలెం, మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** ఆర్ సి ఇంచార్జ్ రాష్ట్ర అభివృద్ధిలో రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక స్థానం కల్పించాలని శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు.ఆదివారం నాడు రాష్ట్రం లోని రాయలసీమ ప్రాంత అభివృద్ధి,సాగునీటి భద్రత మరియు రైతాంగ భవిష్యత్తు దృష్ట్యా అత్యంత కీలకమైన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌పై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో రాయలసీమ ప్రాంతానికి శాశ్వత సాగునీటి పరిష్కారం కల్పించాల్సిన అవసరం,నీటి వనరుల సమర్థ వినియోగం,రైతుల సంక్షేమం మరియు ప్రాంతీయ సమతుల్య అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు.రాయలసీమ ప్రజల ఎన్నో ఏళ్ల ఆకాంక్ష అయిన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తి కావాల్సిన అవసరాన్ని ఆయన స్పష్టంగా ప్రస్తావించారు.రాష్ట్ర అభివృద్ధిలో రాయలసీమకు సముచిత ప్రాధాన్యం కల్పించాలనే సంకల్పంతో,రైతుల ప్రయోజనాలు కాపాడే దిశగా ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై తన అభిప్రాయాలను వెల్లడించారు.ప్రజల ఆశయాలకు అనుగుణంగా నీటి హక్కుల సాధన కోసం నిరంతరం కృషి కొనసాగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.రాయలసీమ అభివృద్ధి,రైతు సంక్షేమం,నీటి భద్రత,అనే లక్ష్యాలతో ముందుకు సాగుతున్న ఈ చర్చలు ఆ ప్రాంత భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తాయని సమావేశంలో అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

# యర్రగొండపాలెం నూతన ఎస్ ఐ గా బాధ్యతలు చేపట్టిన ఎం దేవకుమార్.



**యర్రగొండపాలెం,స్టాఫ్ రిపోర్టర్ మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ ఎస్సైపోలీస్ గా ఎం దేవకుమార్ ఆదివారం నాడు బాధ్యతలు స్వీకరించారు.జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు యర్రగొండపాలెం ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న పి చౌడయ్య విఆర్ కు బదిలీ కాగా అయన స్థానంలో ఎం దేవకుమార్ యర్రగొండపాలెం ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టారు.గతంలో దేవకుమార్ యర్రగొండపాలెం లో బాధ్యతలు నిర్వహించారు.

# గొలుగొండ డా.అంబెడ్కర్ గురుకుల పాఠశాలలో ప్రశాంతంగా జరిగిన ప్రవేశ పరీక్షలు

**గొలుగొండ మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ డా. బీఆర్ అంబెడ్కర్ గురుకుల పాఠశాల, గొలుగొండలో ఐదో తరగతి, ఇంటర్ జనరల్, ఐఐటి--నిట్ శిక్షణ కోసం ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు మాట్లాడుతూ--- ఐదో తరగతికి 105 మంది విద్యార్థులకు అవకాశం కల్పించగా, అందులో 91 మంది పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. అలాగే ఇంటర్ జనరల్ విభాగానికి 99 మందిని అలాట్ చేయగా 88 మంది విద్యార్థులు పరీక్షలు రాశారన్నారు. ఐఐటి, నిట్ శిక్షణ కోసం 86 మంది విద్యార్థులను అలాట్ చేయగా, 75 మంది అభ్యర్థులు ప్రవేశ పరీక్షలకు హాజరయ్యారని వివరించారు. సోమవారం జరగాల్సిన ఆరో తరగతి నుండి 9వ తరగతి బ్యాక్ లాక్ ప్రవేశ పరీక్షలు ఈనెల 8వ తేదీకి వాయిదా పడిన సంగతి తెల్సిందే.పరీక్షల నిర్వహణ సందర్భంగా ఎంఈవో కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణ చేపట్టగా, పోలీస్ మరియు మెడికల్ సిబ్బంది అవసరమైన భద్రతా, వైద్య ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలు సజావుగా సాగినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.




# పుదుచ్చేరిలో నరేంద్ర మోదీ పర్యటన



**యానం మార్చి 1 అఖండ భూమి న్యూస్:** ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ పుదుచ్చేరి పర్యటన సందర్భంగా పుదుచ్చేరిలో మోదీని మర్యాద పూర్వకంగా కలిసిన యానం శాసన సభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్.ఈ సందర్భంగా యానం నియోజకవర్గంలో పలుఅభివృద్ధి పనులు జాతీయరహదారి 216 ద్రాక్షారామం రోడ్డు నుండి మూడు తూములవరకూ రోడ్డు నిర్మాణం కోసం సుమారు10 కోట్ల రూపాయలు అదేవిదంగా మెట్టకూరులో సివెజ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ 6 యం.ఎల్.డి కెపాసిటీ మరియు ఏడు సంవత్సరాల కాలంపాటు నిర్వహణ కేంద్రాన్ని ఏర్పాటు కోసం సుమారు 31.62 కోట్లరూపాయలతో ప్రధానిమంత్రి నరేంద్ర మోదీ చే శంకుస్థాపన చేయడం జరిగింది.

# విజయవాడ టూ తిరుపతి.. ఇకపై నాలుగున్నర గంటలే.. రయ్..రయ్‌మని దూసుకెళ్లొచ్చు

విజయవాడ ప్రయాణీకులకు గుడ్ న్యూస్. ఇకపై విజయవాడ టూ తిరుపతి ప్రయాణం మరింత తగ్గనుంది. కేవలం నాలుగున్నర గంటల్లోనే మీరు శ్రీవారి దర్శనానికి వెళ్లొచ్చు. అదేంటో మరి.! ఆ విషయం ఈ వార్తలో చూసేద్దాం పదండి.! ఓ సారి లుక్కేయండి మరి. విజయవాడ-బెంగళూరు మధ్య కొత్త వందేభారత్ ట్రైన్ పట్టాలెక్కనుంది. అదేంటి.! బెంగళూరుకు వందేభారత్ అయితే.. తిరుపతి టైటిల్‌లో పెట్టారనుకుంటున్నారా.! వయా తిరుపతి మీదుగా వెళ్లే ఈ ట్రైన్ శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్ అందించనుంది. తిరుమల వెళ్లే భక్తులను తక్కువ సమయంలోనే గమ్యస్థానాలకు చేర్చనుంది. ఇప్పటికే విజయవాడ-బెంగళూరు వందేభారత్ ట్రైన్ నడిపేందుకు ప్రతిపాదనలు సిద్ధం కాగా.. ఇది తొమ్మిది గంటల్లోనే గమ్యస్థానం చేరుకోనుంది. 7 %ూజ% చైర్‌కార్, ఒకటి ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ బోగీలతో ఈ ట్రైన్ నడపనున్నట్టు తెలుస్తోంది. ఈ వందేభారత్ ట్రైన్ మంగళవారం మినహా వారంలో మిగిలిన ఆరు రోజులు నడవనుంది. ట్రైన్ నెంబర్ 20711తో విజయవాడలో ఇది ఉదయం 5.15 గంటలకు బయల్దేరి.. ఎస్ఎంవీటీ బెంగళూరుకి 14.15 గంటలకు చేరుకుంటుంది. అలాగే తిరుగు ప్రయాణంలో 20712 నెంబర్‌తో బెంగళూరులో మధ్యాహ్నం 14.45 గంటలకు స్టార్ట్ అయి.. విజయవాడకు 23.45 గంటలకు చేరుకుంటుంది. తెనాలి, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, కృష్ణరాజపురం స్టాప్‌లు కాగా.. విజయవాడ(ఉదయం 5.15) నుంచి తిరుపతి(ఉదయం 9.45)కి కేవలం నాలుగున్నర గంటలు మాత్రమే ప్రయాణం ఉండనుంది. ఇప్పటివరకు విజయవాడ నుంచి బెంగళూరు వెళ్లేవారికి ప్రశాంతి ఎక్స్‌ప్రెస్, మూడు రోజులు మాత్రమే నడిచే కొండవీడు ఎక్స్‌ప్రెస్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈ వందేభారత్ రైలు వస్తే.. ఇకపై ఆ ప్రయాణీకుల కష్టాలు తీరనున్నట్టే.విజయవాడ టూ తిరుపతి.. ఇకపై నాలుగున్నర గంటలే.. రయ్..రయ్‌మని దూసుకెళ్లొచ్చు విజయవాడ ప్రయాణీకులకు గుడ్ న్యూస్. ఇకపై విజయవాడ టూ తిరుపతి ప్రయాణం మరింత తగ్గనుంది. కేవలం నాలుగున్నర గంటల్లోనే మీరు శ్రీవారి దర్శనానికి వెళ్లొచ్చు. అదేంటో మరి.! ఆ విషయం ఈ వార్తలో చూసేద్దాం పదండి.! ఓ సారి లుక్కేయండి మరి.




విజయవాడ-బెంగళూరు మధ్య కొత్త వందేభారత్ ట్రైన్ పట్టాలెక్కనుంది. అదేంటి.! బెంగళూరుకు వందేభారత్ అయితే.. తిరుపతి టైటిల్‌లో పెట్టారనుకుంటున్నారా.! వయా తిరుపతి మీదుగా వెళ్లే ఈ ట్రైన్ శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్ అందించనుంది. తిరుమల వెళ్లే భక్తులను తక్కువ సమయంలోనే గమ్యస్థానాలకు చేర్చనుంది. ఇప్పటికే విజయవాడ-బెంగళూరు వందేభారత్ ట్రైన్ నడిపేందుకు ప్రతిపాదనలు సిద్ధం కాగా.. ఇది తొమ్మిది గంటల్లోనే గమ్యస్థానం చేరుకోనుంది. 7 %ూజ% చైర్‌కార్, ఒకటి ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ బోగీలతో ఈ ట్రైన్ నడపనున్నట్టు తెలుస్తోంది. ఈ వందేభారత్ ట్రైన్ మంగళవారం మినహా వారంలో మిగిలిన ఆరు రోజులు నడవనుంది. ట్రైన్ నెంబర్ 20711తో విజయవాడలో ఇది ఉదయం 5.15 గంటలకు బయల్దేరి.. ఎస్ఎంవీటీ బెంగళూరుకి 14.15 గంటలకు చేరుకుంటుంది. అలాగే తిరుగు ప్రయాణంలో 20712 నెంబర్‌తో బెంగళూరులో మధ్యాహ్నం 14.45 గంటలకు స్టార్ట్ అయి.. విజయవాడకు 23.45 గంటలకు చేరుకుంటుంది. తెనాలి, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, కృష్ణరాజపురం స్టాప్‌లు కాగా.. విజయవాడ(ఉదయం 5.15) నుంచి తిరుపతి(ఉదయం 9.45)కి కేవలం నాలుగున్నర గంటలు మాత్రమే ప్రయాణం ఉండనుంది. ఇప్పటివరకు విజయవాడ నుంచి బెంగళూరు వెళ్లేవారికి ప్రశాంతి ఎక్స్‌ప్రెస్, మూడు రోజులు మాత్రమే నడిచే కొండవీడు ఎక్స్‌ప్రెస్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈ వందేభారత్ రైలు వస్తే.. ఇకపై ఆ ప్రయాణీకుల కష్టాలు తీరనున్నట్టే.

# సోషల్ మీడియా రాము జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమాలు

## గండేడ్ మండలంలో ఘనంగా నిర్వహణ



**గండేడ్, మార్చి 01. అఖండ భూమి న్యూస్ :** గండేడ్ మండలానికి చెందిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్త రాము జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు కొమ్మిరెడ్డిపల్లి, పరిసర గ్రామాల నుంచి పార్టీ నాయకులు, యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ప్రభాత వేళ గ్రామ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పేదలకు అన్నదానం చేశారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు పంపిణీ చేసి విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందించారు. యువతతో కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సంకల్పం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ప్రజల సమస్యలను సామాజిక మాధ్యమాల ద్వారా వెలుగులోకి తీసుకువచ్చి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం తన బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, యువతకు అవకాశాల కల్పన, పేదలకు అండగా నిలవడం లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజాసేవలో నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టైగర్ రవీంద్ర, భీమేష్, కృష్ణమోహన్, కుర్మయ్య, రాజు, వెంకటేష్, శ్రీశైలం, హనుమంతు, గురువయ్య, సతీష్, విజయ్ కుమార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు రామును శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# గ్యాస్ సిలిండర్ సబ్సిడీ డబ్బులు అకౌంట్లోకి రాలేదా..? అసలు కారణం ఇదే!



ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తోంది. అందులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'దీపం' పథకం ఒకటి. ఈ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లపై రాయితీ డబ్బులు జమ అవుతాయి. అయితే, కొందరు లబ్ధిదారుల ఖాతాల్లో ఈ డబ్బులు సకాలంలో పడటం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. అసలు ఈ ఆలస్యానికి కారణం ఏమిటి? ప్రభుత్వం ఈ సమస్యపై ఎలాంటి వివరణ ఇస్తోంది? మీ రాయితీ సొమ్ము ఎందుకు జమ కాలేదో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'దీపం' పథకం కింద గ్యాస్ సిలిండర్లపై రాయితీ డబ్బులు విడుదల చేస్తోంది. అయితే, కొంతమంది లబ్ధిదారులకు ఈ డబ్బులు సకాలంలో జమ కావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ ఆలస్యానికి గల కారణాలను, ప్రభుత్వం నుంచి అందిన వివరణను పరిశీలిద్దాం.

**ఆలస్యానికి ప్రధాన కారణాలు:**

సాంకేతిక సమస్యలు: ప్రభుత్వం చెబుతున్న దాని ప్రకారం, లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ కావడంలో సాంకేతిక లోపాలు ప్రధాన కారణం. ముఖ్యంగా రెండో విడత సిలిండర్లకు సంబంధించిన రాయితీ డబ్బులు విడుదల చేయడంలో ఇవి తలెత్తాయి. ఆధార్ లింక్, పూర్తి కాకపోవడం: మీ ఆధార్ కార్డు బ్యాంకు ఖాతాకు లింక్ చేయకపోవడం లేదా ప్రక్రియ పూర్తి కాకపోవడం వల్ల కూడా డబ్బులు జమ కావడంలో జాప్యం జరుగుతుంది.

**ప్రభుత్వం హామీ ఏమిటి?**

అధికారులు చెబుతున్న దాని ప్రకారం, తొలి విడతలో డబ్బులు పొందిన వారందరికీ రెండో విడత రాయితీ డబ్బులు తప్పకుండా అందుతాయి. సాంకేతిక సమస్యల కారణంగానే ఈ నిధుల విడుదల ఆలస్యమైందని, వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందని, డబ్బులు ఖాతాల్లో జమ అవుతాయని వారు స్పష్టం చేస్తున్నారు.

**తీసుకోవాల్సిన చర్యలు:**

గతంలో డబ్బులు రాని లబ్ధిదారులు, లేదా ప్రస్తుతం ఆలస్యమవుతున్నవారు తమ బ్యాంకు ఖాతాను ఆధార్‌తో లింక్ చేయించుకోవాలని, అలాగే ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని అధికారులు సూచిస్తున్నారు. కాబట్టి, మీ ఖాతాలో గ్యాస్ రాయితీ డబ్బులు జమ కాకపోయినా కంగారు పడాల్సిన అవసరం లేదు అని ప్రభుత్వం భరోసా ఇస్తోంది. సాంకేతిక సమస్యలు పరిష్కారమై, అర్హులైన ప్రతి ఒక్కరికీ డబ్బులు అందుతాయని అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లకు సంబంధించిన రాయితీ డబ్బులను ఒకేసారి చెల్లించే అంశంపై కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

# పాఠశాల,కళాశాల విద్యార్థుల కోసం వాటర్ ప్లాంట్ ఏర్పాటు



**( రేపల్లె నియోజకవర్గ ఇంచార్జ్: సిహెచ్ రాంబాబు.చెరుకుపల్లి మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని కావూరు గ్రామంలోని కాలేజీ హైస్కూల్లోని విద్యార్థిని విద్యార్థులకు సురక్షితమైనటువంటి త్రాగునీటిని అందించడం ఎంతో అభినందనీయమని కావూరు గ్రామ పెద్దలు కొనియాడారు. కావూరు గ్రామానికి చెందిన నాగళ్ళ పరంధామయ్య జ్ఞాపకార్థం కుమారుడు నాగళ్ళ మురళీకృష్ణ 1,20,000 వేల రూపాయల వ్యయంతో కావూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. ప్లాంటును ఆదివారం గ్రామ పెద్ద సమక్షంలో ప్రారంభించగా పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు నాగళ్ళ మురళీకృష్ణ ను అభినందించారు. పుట్టిన గ్రామంలోని పాఠశాల, కళాశాల విద్యార్థుల కోసం తలవంతు సహాయ సహకారాలు అందించడం సంతోషంగా ఉందని మురళీకృష్ణ వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాగళ్ళ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం



**క్రిష్ణగిరి మార్చి1( అఖండ భూమి న్యూస్):** రాష్ట్రశీ అభివృద్ధి బాట పట్టాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమవుతుందని టిడిపి జిల్లా అధ్యక్షురాలు ఆది కృష్ణమ్మ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో రాజశ్యామల హోమం, పూజది కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి జిల్లా అధ్యక్షురాలు ఆది కృష్ణమ్మ తో పాటు ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ నాగరాజులు హాజరయ్యారు. వీరికి ఆలయ కమిటీ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా స్వాతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా టిడిపి అధ్యక్షురాలు ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ గత వైసిపి పాలనలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోక వెనుకబాటుకు గురైందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రజలు, రైతులు అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని స్వామివారికి వారు ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమానికి హాజరైన అతిథులకు ఆలయ కమిటీ సభ్యులు శాలువలు కప్పి స్వామివారి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రంగన్న నాయుడు, దేవనకొండ మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, సర్పంచ్ భాస్కర్ నాయుడు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559